చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్'
- పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
2

# ఇక ఆకస్మిక తనిఖీలు

- జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ప్రారంభం
- ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే
- ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి
- దీపం లబ్ధిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము
- డేటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2





పాలనలో టెక్నాలజీ వినియోగంపై
## మీ విజన్ అద్భుతం
- సీఎం చంద్రబాబుకు బిల్‌గేట్స్ లేఖ

- వివరాలు 2 లో..

# మత్స్య దిగుబడుల పెంపే లక్ష్యం



- కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- ఫిష్ ఆంధ్ర పేరుతో దోచుకున్న వైసీపీ ప్రభుత్వం
- మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

3

ప్రభుత్వ బడుల్లో
## టెన్త్ ఆణిముత్యాలకు
### నేడు మంత్రి నారా లోకేష్ సన్మానం



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం సన్మానించనున్నారు. షైనింగ్ స్టార్స్ పేరుతో జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులను మంత్రి లోకేష్ సన్మానించి, అభినందిస్తారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన
- సర్వేపల్లి మినీ మహానాడులో మంత్రి ఆనం

- వివరాలు 7 లో..

మద్యం స్కాంపై సిట్ విచారణతో
## వైసీపీ నేతల్లో వణుకు



- అందుకే ప్రజలను మభ్యపెట్టేందుకు సాక్షి మీడియాలో అచ్చోసిన అబద్ధాలు
- అవినీతి చేయకపోతే భయమెందుకు, సొంత మీడియాలో అసత్య కథనాలెందుకు
- దుబాయి నుంచి బంగారం తరలింపు నిగ్గు తేల్చాలి
- ఐఏఎస్, ఐపీఎస్‌లు చట్టానికి అతీతులా
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం

6



మహిళలను వేధిస్తే
## కఠిన చర్యలు

- మహిళా సాధికారతే ధ్యేయం
- సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై ఉక్కుపాదం
- ఫిర్యాదుల కోసం వెబ్ సైట్
- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పష్టీకరణ

4

హజ్ యాత్రికులకు
## పకడ్బందీ ఏర్పాట్లు



- మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి
- రెండవ విడతలో 906 మంది హజ్‌యాత్రికు
- హైదరాబాద్ నుంచి మూడు విమానాల్లో జెద్దాకు పయనం
- జెండా ఊపి యాత్ర ప్రారంభించిన మంత్రి ఫరూక్

5

# ఇక ఆకస్మిక తనిఖీలు

- జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ప్రారంభం
- ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే
- ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి
- దీపం లబ్ధిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము
- డేటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): జూన్ 12 తరువాత ఎప్పుడైనా రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు మొదలు పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజలనుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం... తాజాగా రేషన్, దీపం, ఏపీఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవీఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ వంటి విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై సీఎస్, సీఎంవో సెక్రటరీలతో ముఖ్యమంత్రి చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని... అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని... అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సీఎం అన్నారు. దీపం 2 పథకం ద్వారా లబ్ధిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని సీఎం అన్నారు. లబ్ధిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్ధిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు.

### రేషన్ సరుకుల పంపిణీపై అభిప్రాయాలు

మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. రేషన్ పంపిణీలో, నాణ్యతపై ప్రజల సంతృప్తిలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. అదే విధంగా గ్యాస్ డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారా... అనే అంశంలో 62 శాతం మంది లేదు అని చెప్పారు. పలు చోట్ల ఈ విషయంలో సమస్య ఉందని.... నేరుగా వారి ఖాతాల్లో ముందుగానే డబ్బులు వేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఆర్టీసీ సేవల విషయంలో ప్రయాణికుల నుంచి ఆశించిన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని... ఈ విషయంలో అధికారులు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సీఎం అన్నారు. బస్‌స్టాండ్లలో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ విషయంలో ప్రయాణికుల నుంచి అసంతృప్తి వస్తోందని దీన్ని సరిచేసుకోవాలని సీఎం సూచించారు. తాగునీటిపై 44 శాతం, టాయిలెట్లపై 55 శాతం మంది అసంతృప్తి వెల్లడించారు. ఇక పంచాయతీ సేవల విషయానికి వచ్చేసరికి... ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సీఎం తెలిపారు.

### ప్రభుత్వ సేవల్లో డేటా అనలటిక్స్ కీలకం

ప్రభుత్వ సేవల విషయంలో డాటా అనలటిక్స్ కీలకమని సీఎం చంద్రబాబు అన్నారు. డేటా ఆధారంగా ఆయా ప్రభుత్వ శాఖల తమ పనితీరును క్షేత్ర స్థాయి నుంచి పరిశీలించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సమర్థవంతంగా విశ్లేషిస్తే ప్రభుత్వ సేవల్లో అనూహ్య మార్పులు తేవచ్చన్నారు. ఒక ప్రభుత్వ పథకం, లేదా కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతున్న సందర్భంలో వాటికి కారణాలను తెలుసుకుని దానికి అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రతి శాఖలో ఉన్నతాధికారులు ఆయా శాఖలపై వచ్చే డేటాపై అనలటిక్స్ ద్వారా సేవలను మెరుగుపరచాలని సీఎం సూచించారు.

### వాట్సాప్ గవర్నెన్స్‌లో జూన్ నాటికి 500 సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వ ప్రతిపాదిత డ్రోన్ సిటీ... ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్‌లో 300 ఎకరాల్లో ఏర్పాటు కానుంది. ఇందులో మొదటి దశ 116 ఎకరాల్లో నెలకొల్పుతున్నారు. దీనిలో 38 సంస్థలు భాగస్వాములు అయ్యేందుకు ఆసక్తి చూపించాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ సిద్ధం కాగా... టెండర్ల ప్రక్రియ జూన్ 12 నాటికి పూర్తి అవుతుంది.

## 'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్'

### - పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): 'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు 75 ఏళ్ల జీవిత ప్రస్థానాన్ని గురించి వివరిస్తూ ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి డి.రాజేష్‌కుమార్, రీచ్ ఎయిట్స్ ఈటీ అండ్ సీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ డీ.ఏ. రాజు సంయుక్తంగా ఈ పుస్తకాన్ని రచించారు. దీనిని సచివాలయంలో సోమవారం సీఎం ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో సీఎం చంద్రబాబు జీవితాంశాలు, విజన్, విజయ సూత్రాలు, అభివృద్ధి విధానాలు వంటి వివిధ అంశాలను గురించి పొందుపరిచారు. సీఎంను కలిసిన వారిలో వీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బన్ బాబు పాల్గొన్నారు.

## పాలనలో టెక్నాలజీ వినియోగంపై మీ విజన్ అద్భుతం

### - సీఎం చంద్రబాబుకు బిల్‌గేట్స్ లేఖ



అమరావతి: పాలనలో టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ను బలోపేతం చేయడానికి, మెరుగైన సేవలు అందించేందుకు సీఎం చంద్రబాబు చూపిస్తున్న ఆసక్తి, చిత్తశుద్ధి, విజన్‌ను మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ కొనియాడారు. ఇటీవల ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య ఢిల్లీలో కుదిరిన ఒప్పందంపై సీఎం చంద్రబాబుపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఆ ఒప్పంద సమావేశాన్ని ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబుకు బిల్ గేట్స్ లేఖ రాశారు. ఒప్పందం కోసం చంద్రబాబు చూపిన చొరవను అభినందించారు. మంచి వాతావరణంలో చంద్రబాబుతో సంప్రదింపులు జరిపాం. వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికి, పేదల విద్య, ఆరోగ్యంపై ఒప్పందం చేసుకోవడాన్ని అభినందిస్తున్నానని బిల్‌గేట్స్ లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు తన బృందంతో ఢిల్లీ వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బిల్ గేట్స్ అన్నారు. పేదలు-అట్టడుగు వర్గాల విద్య, ఆరోగ్యం సహా వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధిపైనా గేట్స్ ఫౌండేషన్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఆరోగ్య రంగాన్ని పటిష్ట పరచడం, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్, ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్, మెడ్‌టెక్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడం, వ్యవసాయంలో నాణ్యమైన విత్తనాల తయారీ, సాయిల్ హెల్త్ మోనిటరింగ్, తల్లీబిడ్డల ఆరోగ్యానికి మైక్రోన్యూట్రీయంట్లు అందించే అంశాలపై ఇరువురం చర్చించామని బిల్‌గేట్స్ గుర్తు చేశారు. మీరు ఆశించే ఏఐ డ్రివెన్ డిసిషన్ మేకింగ్, రియల్ టైమ్ డేటా సిస్టమ్, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ వంటివి మీ నాయకత్వ ప్రతిభను ప్రస్ఫుటం చేస్తున్నాయి. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో... ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు మీరు చేస్తున్న కృషి ఆంధ్రప్రదేశ్‌కే కాదు భారత్‌తో సహా, అల్పాదాయ దేశాలకు ఉపయోగపడుతుంది. ఈసారి నా భారతదేశ పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నాటికి... మీ నాయకత్వం- మన భాగస్వామ్యంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో అద్భుతమైన పురోగతి సాధించగలమని చెప్పగలను. గేట్స్ ఫౌండేషన్ -ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యం ముమ్ముందు కొనసాగాలని, కలిసికట్టుగా పనిచేసి రాష్ట్ర భవిష్యత్‌పై సానుకూల ప్రభావాన్ని చూపాలని ఆశిస్తున్నానని లేఖలో బిల్‌గేట్స్ ప్రస్తావించారు.

# ఇరిగేషన్ ఓ అండ్ ఎం పనులకు రూ.344 కోట్లు

- ఈ నెలాఖరులోగా పనులన్నీ పూర్తవ్వాలి
- రూ.10 లక్షల లోపు పనులు సాగునీటి సంఘాలు చేపట్టవచ్చు
- ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నిమ్మల



అమరావతి (చైతన్యరథం): ఈ నెలాఖరు నాటికి ఇరిగేషన్‌కు సంబంధించి నిర్వహణ, మరమ్మతుల (ఓ అండ్ ఎం) పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ఇరిగేషన్ పనుల నిర్వహణ, మరమ్మతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 344 కోట్లు విడదల చేశారని, ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ పనులు వెంటనే మొదలుపెట్టాలన్నారు. ఓ అండ్ ఎం పనులపై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సోమవారం మంత్రి నిమ్మల టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓ అండ్ ఎం పనుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంత పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయటం ముదావహమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభానికి కేవలం పది, పన్నెండు రోజులు మాత్రమే ఉన్నందున తక్షణం పనులను ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉందని మంత్రి సూచించారు. ఇందుకు సూపరిండెంట్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్లు నిరంతర పర్యవేక్షణ చేయటం ద్వారానే సకాలంలో పూర్తి కాగలవన్నారు.

రూ. 10 లక్షలు దాటిన పనులకు ఏడు రోజుల గడువులో పూర్తి చేసే విధంగా షార్ట్ టెండర్లు పిలవాలని ఆదేశించారు. రూ. 10 లక్షల లోపు ఉన్న పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చని మంత్రి తెలిపారు. ఆ రకంగా ఎక్కడికి అక్కడ సాగునీటి సంఘాలను చైతన్య పరచడం ద్వారా పనులు త్వరితగతిని పూర్తయ్యేలా చైతన్య పరచాలని ఇరిగేషన్ అధికారులకు, ఎమ్మెల్యేలకు సూచించారు.

గత ప్రభుత్వం ఓ అండ్ ఎం పనులను గాలికి వదిలేసిందని మంత్రి విమర్శించారు. కాలవల్లో తట్ట మట్టి తీయలేదన్నారు. కనీస మరమ్మతులైన షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయడం మరిచిందన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదు అన్నారు. గతంలో వందలు, వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు, డ్రైన్స్ నిర్మిస్తే, 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో కనీస మెయింటెనెన్స్ చేయకుండా గాలికి వదిలేసిందని మంత్రి రామానాయుడు విమర్శించారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నట్టు చెప్పారు. టెలికాన్ఫరెన్స్‌లో పలు జిల్లాల ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, కడా కమిషనర్ రామసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంస్థాగత నిర్మాణమే

# టీడీపీ అసలైన బలం

- కుటుంబ సాధికార సమితుల నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం
- కష్టబడిన ప్రతి ఒక్కరికీ వెతుక్కుని వచ్చి పదవులిచ్చేలా ఏర్పాట్లు
- పెడన మినీ మహానాడు వేడుకలో మంత్రి కొల్లు రవీంద్ర

పెడన (చైతన్యరథం): కోటి సభ్యత్వాలతో రికార్డు బద్దలుకొట్టిన కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లా పెడన టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మినీ మహానాడు వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో కలిసి పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ గతంలో నిర్వహించిన అన్ని మహానాడు వేడుకల కంటే ఈ సారి నిర్వహిస్తున్న మహానాడు అత్యంత భిన్నమైనది, ప్రతిష్టాత్మకమైనదన్నారు. అన్న నందమూరి తారకరామారావు చేపట్టిన సంస్థాగత నిర్మాణం కారణంగా 42 సంవత్సరాల పాటు పార్టీ చెక్కు చెదరకుండా నిలబడింది. కోటి సభ్యత్వాలతో ప్రపంచంలో ఏకైక ప్రాంతీయ పార్టీగా రికార్డులు క్రియేట్ చేసింది. అదే స్ఫూర్తితో నేడు మరోసారి సంస్థాగత నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమైంది. ఇప్పటికే కుటుంబ సాధికార సమితుల ప్రాధాన్యం మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా చూశాం. 2019 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ క్షేత్రస్థాయిలో కుటుంబ సాధికార సమితులు చేసిన పోరాటం మరచిపోలేనిది. ఎన్నికల ప్రచారం నుండి, పార్టీ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వరకు అన్ని విభాగాల్లో వారి సేవలు ఎన్నికలను అత్యంత సులువుగా మార్చాయి. ఇప్పుడు కూడా అదే పద్దతిని పాటించి, సకాలంలో కుటుంబ సాధికార సమితుల నియామకం పూర్తి చేసుకుంటే.. రాబోయే నాలుగైదు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీని అచంచలమైన శక్తిగా మార్చుకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడు అధికారంలో ఉన్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం సాధించుకునే దిశగా కుటుంబ సాధికార సమితుల నియామకం చేపట్టాలి. కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా నిలిచేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పని చేసిన కార్యకర్తలకు పిలిచి మరీ పదవులు ఇచ్చే సంస్కృతి టీడీపీలో మాత్రమే ఉంది. గతంలో ఎంతగా పని చేసినా పదవుల కోసం ఎవరెవరి చుట్టూనో తిరగాల్సిన పరిస్థితి. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. అదే సమయంలో పదవులు దక్కిన వారు ఇంట్లో కూర్చుంటామంటే కూడా కుదరదు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో వివరించాలి. సమస్యలన్నింటినీ పరిష్కరించి ముందుకు అడుగులు వేయాలి. జగన్‌రెడ్డి లిక్కర్ స్కాం మొత్తం బట్టబయలు కావడంతో.. ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ప్రభుత్వంపై నిందలేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అరాచకాలకు పాల్పడినా.. వారి కుంభకోణం మొత్తాన్ని ప్రజాక్షేత్రంలో నిలిపి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.



# మత్స్య దిగుబడుల పెంపే లక్ష్యం

- కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- ఫిష్ ఆంధ్ర పేరుతో దోచుకున్న వైసీపీ ప్రభుత్వం
- విశాఖ తీరంలో సీ వీడ్ కేంద్రాల ప్రారంభ కార్యక్రమంలో మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో మత్స్యసంపద పెంచటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విశాఖలోని జాలరి ఎండాడలో సోమవారం ఉదయం సీ వీడ్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కేరళ ప్రభుత్వ మత్స్య సంస్థతో సముద్ర నాచు అభివృద్ధి చేసే ప్రక్రియలో ఒప్పందం కుదుర్చున్నామని తెలిపారు. విదేశాలలో సీ వీడ్ కు చాలా డిమాండ్ ఉందని, విశాఖ లో మూడు సీ వీడ్ సెంటర్లను ప్రారంభించిన తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా 22 సీ విడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. సముద్ర నాచు వల్ల 45 రోజుల్లోనే ఆదాయం వస్తుందన్నారు శ్రీకాకుళం జిల్లా లో మంగళవారం సీ విడ్ సెంటర్లు ప్రారంభిస్తానన్నారు. ఇదే సమయంలో కేజ్ కల్చర్ ద్వారా మత్స్య సంపదను అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. కేంద్రం సహకారంతో రూ.150 కోట్లతో విశాఖ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పరుస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పేరుతో మొత్తం లూటీ చేశారని ,2019-2024 మధ్య కేంద్ర నిధులను వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. ఆధునిక సాంకేతికత వినియోగించుకుని మత్స్యకారులు అభివృద్ధి చెందాలన్నారు. ట్రాన్స్ పౌండర్స్ ఉండటం వల్ల మత్స్య కారులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. నూతన పద్ధతుల వల్ల ఎక్కువ దూరం వెళ్ల వలసిన అవసరం లేకుండా మత్స్య సంపద దొరుకుతుందన్నారు. మత్స్యశాఖ అభివృద్ధి కి కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. సీ వీడ్ పెంపకాన్ని చిన్న పరిశ్రమగా అభివృద్ధి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు

# 14 రోజుల రిమాండ్

గుంటూరు, మే 19: టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు మంగళగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో నందిగం సురేష్‌ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇప్పటికే పలు కేసుల్లో నందిగం సురేష్ బెయిల్‌పై ఉన్నారు. గత శనివారం రాత్రి తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో టీడీపీ కార్యకర్త రాజు అనే వ్యక్తిపై నందిగం సురేష్, అతడి సోదరుడు, అనుచరుడు మూకుమ్మడి దాడి చేశారు. తన భర్తపై హత్యప్రయత్నం చేశారంటూ రాజు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎంపీపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

విచారణ చేపట్టిన పోలీసులు.. రాజును కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు నిర్ధారించి నందిగం సురేష్‌తో పాటు మరి కొంతమందిపై కేసు నమోదు చేశారు. ఆదివారం సురేష్‌ను తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం సోమవారం మంగళగిరి కోర్టులో హాజరుపర్చారు. సురేష్‌కు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించగా.. వెంటనే అతడిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

# టీడీపీకి కార్యకర్తలే బలమైన పునాదులు

- వారి త్యాగాలు వెలకట్టలేనివి
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటన
- జగన్ చేసిన అప్పులు తీర్చుతూ..అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- వైసీపీ, బ్లూ మీడియా అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు
- కొండపిలో కోలాహలంగా పండుగ వాతావరణంలో టీడీపీ మినీ మహానాడు




కొండపి (చైతన్యరథం): టీడీపీకి కార్యకర్తలే బలమైన పునాదులని, కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా కొండపిలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో కొండపి నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి డోలా, రాష్ట్ర మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..... టీడీపీకి కార్యకర్తలే బలమైన పునాదులు, కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. కార్యకర్తల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలోని 41మంది టిడిపి కార్యకర్తలపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేసాం. గత ముఖ్యమంత్రి జగన్ తన చేతకాని అసమర్ధ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారు. ఓ వైపు జగన్ చేసిన అప్పులు తీర్చుతూ..మరో వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పింఛను రూ.4 వేలకు పెంచాం. దీపం గ్యాస్ సిలిండర్లకి ముందుగానే డబ్బులు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం జూన్ నెలలో అమలు చేస్తాం, బ్లూ మీడియా అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు. గత ఐదేళ్లు పొగాకు రైతులను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం నేడు రైతుల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటు. కొండపి నియోజకవర్గంలో ఇప్పటికే రూ.50 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులు చేసాం. రామతీర్థం నుంచి కొండపి నియోజకవర్గానికి తాగునీటి పథకం కోసం రూ 450 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నరేగా నిధులతో ప్రతి పంచాయతీలో డొంక రోడ్లు నిర్మిస్తాం. సీసీ రోడ్లు, మినీ గోకులాల బిల్లులు జూన్ నెల నాటికి చెల్లింపులు చేస్తాం. పీఎంజేఏవై కింద 70 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తున్నాం. మన మిత్ర వాట్సాప్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలందిస్తున్నాం. ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే కఠిన చర్యలు



- మహిళా సాధికారతే ధ్యేయంగా పనిచేస్తాం
- సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై ఉక్కుపాదం
- ఫిర్యాదుల కోసం మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నూతనంగా వెబ్ సైట్
- రాష్ట్ర మహిళా కమిషన్‌కు పూర్వ వైభవం తెస్తాం
- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా, వారి హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గా రాయపాటి శైలజ మంగళగిరిలోని కార్యాలయంలో సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శైలజ మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తెలిపారు. గత ఐదేళ్లలో మహిళా కమిషన్ లో ఫిర్యాదులను పట్టించుకోలేదని, పాత ఫిర్యాదుల దుమ్ముదులిపి ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే జాతీయ మహిళా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

ఇటీవల కాలంలో సోషల్ మీడియా వేదికగా మహిళలపై అసభ్య పోస్టులు పెడుతున్నారని, వారు తమ తీరు మార్చుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని శైలజ హెచ్చరించారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే మహిళలపట్ల గౌరవం పెంచేలా అవగాహన సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. దీంతో కచ్చితంగా సమాజంలో మార్పు తీసుకురావచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని, సమాచారం అందిన వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. ఫిర్యాదుల కోసం తమ శాఖ ఆధ్వర్యంలో ఒక వెబ్ సైట్ రూపొందించనున్నామన్నారు. ఈ వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదులు చేయడంతో పాటు తమ ఫిర్యాదు ఏ దశలో ఉందో కూడా తెలుసుకునే ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్‌కు పూర్వ వైభవం తీసుకువస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, వివిధ నాయకులకు శైలజ కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శైలజను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, ప్రముఖ వ్యాపార,విద్యా వేత్త రాయపాటి గోపాల కృష్ణ,రమేష్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శివ నాగమల్లేశ్వరరావు, బంధువులు,కుటుంబసభ్యులు అభిమానులు, తదితరులు అభినందించారు.

# మనమిత్రను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- అన్ని సేవలూ ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందించాలి
- ఆర్టీజీఎస్ లో డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం కావాలి
- గ్రామాల్లో పారిశుధ్యం మరింత మెరుగుపడాలి
- అధికారులకు సీఎస్ విజయానంద్ ఆదేశం



అమరావతి (చైతన్యరథం): మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి, ప్రభుత్వ సేవలన్నీ మనమిత్రలో పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. విజయానంద్ ఆదేశించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఆయన సోమవారం ఆర్టీజీఎస్ కార్యకలాపాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వాట్సాప్ గవర్నెన్స్ సేవల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 12వ తేదీలోపు మనమిత్ర ద్వారా ప్రజలకు 500 రకాల సేవలు అందించేలా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజలు ఎవ్వరూ కూడా తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగనవసం లేకుండా అన్ని సేవలు మనమిత్ర ద్వారా పొందేలా చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ఆ దిశగా మనమిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. ఆర్టీజీఎస్‌లో డేటా అనుసంధాన ప్రక్రియ కూడా లక్ష్యాల మేరకు పూర్తయ్యేలా చూడాలన్నారు. డేటా అనుసంధానంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని ఆయా శాఖలకు అందించడానికి వీలవుతుందన్నారు.

పంచాయతీరాజ్ విభాగాధికారులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, చెత్తతొలగింపు పనుల్లో కొంత పురోగతి కనించిందని, అయితే పారిశుద్ధ్యం మరింత మెరుగుపడాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా కనిపించేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఆర్టీసీ సేవల్లో కూడా మరింత ప్రగతి సాధించాలని సూచించారు. డ్రోన్ మార్ట్ వెబ్ పోర్టల్‌ను ముఖ్యమంత్రి చేతులమీదు ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పోర్టల్‌ను రూపొందించాలని సూచించారు.

ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 325 సేవలను ప్రజలకు అందిస్తున్నామని, ఈ నెలాఖరుకు 400 సేవలు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఆశయం ప్రకారం జూన్ 12వ తేదీకల్లా 500 సేవలు అందిస్తామన్నారు. వాట్సాప్ ద్వారా ప్రజలు డౌన్ లోడ్ చేసుకునే ధృవపత్రాల తనిఖీ కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీని సమర్థంగా ఉపయోగిస్తున్నామన్నారు.

ఏపీసేవలో 14,269 ధృవీకరణ పత్రాలకు, మీ సేవలో 1240 ధృవీకరణ పత్రాలకు బ్లాక్ చైన్ టెక్నాలజీ అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పాత సర్టిఫికెట్లను కూడా బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ధృవీకరిస్తామన్నారు. డేటా లేక్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్, డైరెక్టర్ కృష్ణ తేజ, ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ తదితరులు పాల్గొన్నారు.

## 60 గజాలలోపు ఇళ్ల నిర్మాణం..

# అనుమతులు అవసరం లేదు

అమరావతి (చైతన్యరథం): ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను నిజం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 60 గజాలలోపు ఇళ్లు నిర్మించుకునే వారికి ఇకపై మున్సిపల్ అనుమతులు అవసరం లేకుండా సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం ప్రకారం, కేవలం ఒక రూపాయి ఫీజుతో ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. అలాగే స్వయంగా ధృవీకరణ చేసుకోవచ్చు. ఇందులో సర్టిఫికెట్లను స్వయంగా అప్‌లోడ్ చేసుకొని, స్వయంగా వాటిని ఆమోదించుకోవచ్చని తెలిపింది.

చైతన్యరథం

# హజ్ యాత్రికులకు పకడ్బందీ ఏర్పాట్లు

- మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి
- రెండవ విడతలో 906 మంది హజ్‌యాత్రకు
- హైదరాబాద్ నుంచి మూడు విమానాల్లో జెడ్డాకు పయనం
- జెండా ఊపి యాత్ర ప్రారంభించిన మంత్రి ఫరూక్



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర -2025 కు బయలుదేరే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పగడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. హైదరాబాద్ ఎంబార్కేషన్ సెంటర్ నుంచి రెండవ విడతలో 906 మంది ఏపీ ప్రయాణికులు సోమ, మంగళవారాల్లో మూడు విమానాలలో హజ్ యాత్ర కోసం సౌదీ ఆరేబియాలోని జెడ్డాకు వెళ్తున్నారు. హైదరాబాదులోని లకడికాపూల్ సెంటర్లో ఉన్న షా ఫంక్షన్ ప్లాజాలో ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమాన్ని మైనారిటీ మంత్రిత్వ శాఖ, హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండవ విడత యాత్రకు బయలుదేరి వెళ్లే యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ మంత్రిత్వ శాఖ సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, హజ్ కమిటీ సభ్యులు, తదితరులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది పవిత్ర హజ్ యాత్రకు మొత్తం 1630 మంది యాత్రికులు వెళుతున్నారన్నారు. ఇందులో 1170 మంది హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, 451 మంది బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, మిగిలిన 9 మంది ఇతర ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని వెల్లడించారు. ఈ నెల 19,20వ తేదీల్లో మూడు విమానాల్లో మొత్తం 818 మంది హజ్ యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ కు వెళ్తున్నట్లు తెలిపారు. మరో 88 మంది యాత్రికులు ఈనెల 27వ తేదీ చివరి విమానంలో హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు.

విజయవాడ ఎంబార్కేషన్ నుంచి కేవలం 72 మంది యాత్రికులు మాత్రమే తమ ఆప్షన్ ఇచ్చినందున సాంకేతిక కారణాల వల్ల భారత విమానయాన శాఖ ద్వారా స్పెషల్ చార్టర్ ఫ్లయిల్‌వసతి కల్పించలేని పరిస్థితితులలో, ముంబయిలోని హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ఆ 72 మంది యాత్రికులను హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుండి బయలుదేరేందుకు అనుమతించిందని పేర్కొన్నారు. గత నెలలో మొదటి విడతలో హజ్ యాత్రకు ఏపీ నుంచి 724 మంది యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుండి పవిత్ర మక్కా, మదీనా పుణ్య క్షేత్రాలకు వెళ్లారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సురక్షితంగా, క్షేమంగా వారంతా అక్కడకు చేరుకున్నారని మిగిలిన యాత్రికులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఏపీ హజ్ యాత్రికులకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఏలాంటి లోటు పాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేశామని మంత్రి ఫరూక్ వెల్లడించారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ క్యాంపులు నిర్వహించామని, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల హజ్ కమిటీలతో, ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు కూడా నిర్వహించి ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించామని తెలిపారు. పూర్తి సహకారాన్ని అందిస్తున్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసర, ఆవశ్యకతలను బట్టి ఏర్పాట్ల ప్రక్రియ పూర్తిచేసి పర్యవేక్షిస్తున్నట్టు వెల్లడించారు. మన రాష్ట్రం నుండే నేరుగా హజ్‌కి వెళ్ళేందుకు ఏర్పాట్లు ఉంటే మరింత సౌలభ్యంగా ఉంటుందని ఒక యాత్రికురాలు కోరగా, విజయవాడ ఎంబార్కేషన్ కోరే ప్రతి హజ్ యాత్రికుడికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి తెలిపారు.

మైనారిటీ మంత్రిత్వ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఏంఏ షరీఫ్ మాట్లాడుతూ హజ్ యాత్రికులను సాగనంపే ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. హజ్ యాత్ర ఆధ్యాత్మిక ప్రయాణం మాత్రమే కాదని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వాన్ని పెంపొందించే ముఖ్య సందేశమని పేర్కొన్నారు. హజ్ యాత్ర విజయవంతంగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారులు, సిబ్బంది సహకారం అందిస్తారని, అందరూ అవసరమైన సహాయాన్ని పొంది యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ ఈవో గౌస్ పీర్, రెండు తెలుగు రాష్ట్రాల మైనార్టీ మంత్రిత్వ శాఖలు, హజ్ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల విద్యకు అండగా కూటమి ప్రభుత్వం



- విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్ సర్కార్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- రూ.5.78 కోట్లతో విద్యాలయాలకు నూతన భవనాలు, అదనపు వసతులకు శంకుస్థాపన

మాచర్ల(చైతన్యరథం):పేదల విద్యకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో సోమవారం పర్యటించిన మంత్రి., మాచర్ల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. సుమారు రూ.5.78 కోట్లతో విద్యాలయాలకు నూతన భవనాలు, అదనపు వసతుల కల్పన పనులకు మంత్రి గొట్టిపాటి భూమిపూజ చేశారు.ముందుగా కారంపూడిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రూ.2.55కోట్లతో ఏర్పాటు చేయనున్న అదనపు వసతుల పనులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం దుర్గిలో కేజీబీవీ అప్ గ్రేడ్ జూనియర్ కళాశాలలో రూ.1.51 కోట్లతో నిర్మించే అదనపు భవనాలకు గొట్టిపాటి భూమి పూజ చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో రూ.1.72కోట్లతో నిర్మించనున్న బాలికల వసతి గృహ సముదాయానికి మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు.

నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని తెలిపారు. విద్య గొప్పతనాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తున్నామని వెల్లడించారు. ఎంతో కీలకమైన విద్యా వ్యవస్థను జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. గౌరవనీయమైన ఉపాధ్యాయ వృత్తిని జగన్‌మోహన్‌రెడ్డి ఏనాడో అవమానించారని అన్నారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపాలాగా ఉంచిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసి.., దేశంలోనే నెంబర్ 1గా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు,స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడిన అందరికీ పదవులు

- సుగుణమ్మ సేవలకు గుర్తింపుగా బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు
- సన్మాన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర
- తనకు కీలక బాధ్యతలు అప్పగించారని సీఎం చంద్రబాబుకు సుగుణమ్మ కృతజ్ఞతలు



విజయవాడ (చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడిన నేతలకు పదవులు వెతుక్కుంటూ వస్తాయని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మన్నూరు సుగుణమ్మ ప్రమాణ స్వీకార వేడుకలు విజయవాడలోని ఐలాపురం హెూటల్‌లో ఏర్పాటు చేశారు.. ఈ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనడానికి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేటీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుగుణమ్మ ఉదాహరణ అన్నారు. సుగుణమ్మ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని సభా వేదికగా పంచుకుంటున్నానన్నారు. కూటమి పొత్తులో భాగంగా సీటు కోల్పోయినా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్ణయించిన కూటమి అభ్యర్థిని గెలిపించడంలో సుగుణమ్మ అత్యంత కీలకంగా వ్యవహరించారన్నారు. గతంలో శాసనసభ్యురాలిగా తిరుపతి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు.. రాష్ట్రంలో పచ్చదనంగా పెంచేందుకు సుగుణమ్మ చర్యలు తీసుకోవాలన్నారు.. ఆమె పర్యవేక్షణలో పరిశుభ్రత, పచ్చదనంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు.

సన్మాన వేడుకలో మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పదవి ఇచ్చి తనకు గురుతర బాధ్యతను అప్పగించారన్నారు. తనకు ఇచ్చిన పదవికి సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిని మరింత సుందరంగా తీర్చి దిద్దుతానన్నారు. రాజధాని అమరావతిని పచ్చదనంతో నింపేందుకు తన వంతు కష్టపడి పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు.తనను ప్రత్యేకంగా గుర్తించి ఈ పదవి ఇచ్చి సీఎం చంద్రబాబునాయుడు గౌరవాన్ని కల్గించారన్నారు. సుందర, వికసిత్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. తనకు కిచ్చిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చుతానన్నారు. పదవికి తప్పని సరిగా న్యాయం చేస్తానని తెలియజేశారు.

మన్నూరు సుగుణమ్మను ఘనంగా సన్మానించినవారిలో శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, పులివర్తి నాని, శ్రావణి, ఎమ్మెల్సీ గ్రీష్మ, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఐలాపురం వెంకయ్య, తదితరులు ఉన్నారు.

### అభినందించిన పార్టీ నేతలు

ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తిరుపతి మాజీ శాసన సభ్యురాలు ఎమ్.సుగుణమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విజయవాడ అయోధ్యనగర్ లోని గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు జి.నర్సింహ యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టీడీపీ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సుగుణమ్మకు శుభాభినందనలు తెలియజశారు.

చైతన్యరథం

# జన్యుపర వ్యాధులపై అవగాహన కల్పించాలి

- తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హీమోఫీలియా ఆ కోవలోనివే
- ఉచితంగా స్క్రీనింగ్ సేవలు అందిస్తున్న ప్రభుత్వం
- వ్యాధిగ్రస్తులను ప్రాథమికంగా గుర్తించి చికిత్స అందజేత
- రాష్ట్రంలో 2,100 మంది తలసేమియా పేషెంట్లు
- అవగాహనా కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




విజయవాడ (చైతన్యరథం): తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు జన్యుపరంగా వచ్చేవని, వీటిపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. విజయవాడ నగరం గుణదల హయత్ ప్లేస్ హోటల్‌లో సోమవారం రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో ఆధునిక పద్ధతులపై రెండు రోజుల శిక్షణ, అవగాహనా కార్యక్రమాన్ని నేషనల్ హెల్త్ మిషన్, హీమోఫోలియా సొసైటీలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్ర స్థానంలో నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారని, దాదాపు 2,100 మంది తలసీమియాతో... ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారన్నారు. ఇది జన్యుపరంగా  వారసత్వంగా వస్తున్న వ్యాధి అని, దీనికి జీవితాంతం మందులు వాడుతూనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. బాధితుల్ని గుర్తించి వారికి క్రమం తప్పకుండా ఉచితంగా  రక్త మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల  ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నామన్నారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం  ఉచితంగా చికిత్స, మందులు అందిస్తోందన్నారు.

## నెలకు రూ.10 వేల పింఛన్

రాష్ట్ర ప్రభుత్వం తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు బారినపడిన వారికి నెలకు రూ. 10 వేల పెన్షన్ కూడా అందిస్తుందన్నారు.  రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో 40 సంవత్సరాల లోపు ఉన్న ప్రజలు 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 10 లక్షల 50 వేల మందికి స్క్రీనింగ్ చేశామన్నారు, ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని త్వరలోనే దీనిని పూర్తి చేయల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారన్నారు. 2,100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యిందన్నారు. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నామన్నారు. నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఇది కొత్త ఆవిష్కరణలకు దారితీసే విధంగా ఉపయోగపడుతుందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ కార్యక్రమం వైద్యులకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. వైద్య సేవలు మరింత మందికి ఉచితంగా అందించడంతోపాటు లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హీమోఫీలియా, తలసీమియా వ్యాధిగ్రాస్తులకు రక్తస్రావం అయ్యే విషయం కూడా తెలియదని, నోడల్ ఆఫీసర్లు పేషెంట్ల పరిస్థితి, వారిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బ్లీడింగ్ ఆపడానికి అవసరమైన మందులు పేషెంట్‌కు ప్రభుత్వం తరపున ఉచితంగా అందించాల్సి ఉందన్నారు. హిమోఫిలియా సోసైటీ, రెడ్‌క్రాస్ సంస్థలు వీటిపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొచ్చి భాగస్వాములవ్వాలని కోరుతున్నామన్నారు.

## ముందుకొచ్చిన భువనేశ్వరి

తలసీమియా పేషెంట్స్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సతీమణి భువనేశ్వరి తమ సామాజిక బాధ్యతగా ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని విజయవాడలో చేపట్టారన్నారు. ఇది వారసత్వంగా వచ్చే వ్యాధి అని దీనికి జీవితాంతం మందులు వాడాల్సి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో మేనరికాల వల్ల సికిల్ సెల్ ఎనీమియా వచ్చే అవకాశం ఉందని, దీనిపై వారిలో అవగాహన కల్పించాలన్నారు. సికిల్ సెల్ అనీమియా తో ప్రాణాలు పోగొట్టుకోకుండా కాపాడటం కోసం రోగులను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సికిల్ సెల్ అనీమియాతో ప్రాణాలను కోల్పోకూడదన్నారు. జీన్ ఎడిటింగ్ అనే కొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో నైపుణ్యం ఉన్న ప్రొఫెసర్లు ఉన్నారని ఎవరికీ తీసిపోని విధంగా తమ సేవలను పేద పేషెంట్ల కోసం వారు వినియోగించాలన్నారు. ముందుగా వ్యాధులపై అవగాహన కోసం ప్రచురించిన పోస్టర్స్‌ను మంత్రి రిలీజ్ చేశారు.

కార్యక్రమంలో ఏపీశాక్స్ ఏపీడీ (ఇన్‌చార్జ్) డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న, స్టేట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ దేవి, హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ ఎన్వీఎస్వీ ప్రసాద్, సికిల్ సెల్ ఎనీమియా నోడల్ ఆఫీసర్లు, 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల నోడల్ ఆఫీసర్లు, డాక్టర్ రామచంద్రరాజు, డాక్టర్ వైడీ రామారావు, వైద్యులు, తదితరలు పాల్గొన్నారు.

# మద్యం స్కాంపై సిట్ విచారణతో వైసీపీ నేతల్లో వణుకు

- అందుకే ప్రజలను మభ్యపెట్టేందుకు సాక్షి మీడియాలో అచ్చోసిన అబద్ధాలు
- అవినీతి చేయకపోతే భయమెందుకు, సొంత మీడియాలో అసత్య కథనాలెందుకు
- దుబాయి నుంచి బంగారం తరలింపు నిగ్గు తేల్చాలి
- ఐఏఎస్, ఐపీఎస్‌లు చట్టానికి అతీతులా
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం

అమరావతి (చైతన్యరథం): మద్యం కుంబకోణంపై సిట్ విచారణతో వైసీపీ నేతల్లో వణుకు మొదలయిందని.. అందుకే సాక్షి మీడియాలో పుంఖానుపుంఖాలుగా అబద్దాలు రాస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. దుబాయిలో సిట్ దర్యాప్తు మొదలెడితే ఇక్కడ అందరి గుట్టూ బయటకి వస్తుందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ సిట్ దుబాయికి వెళ్లి విచారణ మొదలు పెడితే దోపిడీదారులందరూ రాజకీయాల నుండి పారిపోవాల్సిందేనన్నారు. పనికిమాలిన పత్రికలో రాయడానికి కూడా ఇక ఏమీ ఉండదు. అవినీతికి పాల్పడిన ఏ స్థాయి వ్యక్తిని కూడా చట్టం క్షమించదు. మద్యం కుంభకోణలో సిట్ లోతుగా దర్యాప్తు చేసి దోషులందరినీ శిక్షించాలి. ధనుంజయ్‌రెడ్డికి సంబంధించిన ఓ మహిళ దుబాయి నుండి తరలించిన బంగారంపై దర్యాప్తు చేయాలి. జగన్ పాలనలో మన రాష్ట్రంలో భారీ లిక్కర్ స్కాం జరిగింది. నాసిరకం మద్యం అమ్మకాలతో వేలాది మంది ప్రజల ప్రాణాలు పోయాయి. లక్షలాది ప్రజలు ఆనారోగ్యానికి గురయ్యారు. అందుకే లిక్కర్ స్కామ్‌పై  కూటమి ప్రభుత్వం సిట్ వేసింది. లిక్కర్ కేసుతో వైసీపీలోని పెద్దపెద్ద తలలు భుజాలు తడుముకుంటు న్నాయి. బంగారు పళ్లెం, బంగారు గ్లాసు, బంగారు కంచం, బంగారు మంచం, ఆఖరికి బంగారు కమోడ్ ఉపయోగించే వ్యక్తి కూడా చట్టానికి తలొగ్గి జైల్లో చిప్పకూడు తినక తప్పలేదు. అర్థం అయ్యిందా రాజా.. రోజా అని వర్ల వ్యంగ్య బాణాలు సంధించారు.

## అవినీతి చేయకపోతే భయమెందుకు..

లిక్కర్ లో రూ.3,200 కోట్ల అవినీతి కేసుపై కూటమి ప్రభుత్వం సిట్ వేసి దర్యాప్తు చేస్తుంటే వైకాపాలోని పెద్ద పెద్ద తలలు కంగారుపడుతున్నాయి. భయపడుతున్నాయి. వాళ్ల భయానికి కారణం ఏమిటి? అవినీతి చేయకపోతే, అవినీతి సొమ్ము తినకపోతే, అవినీతి సొమ్ము కొట్టేయకపోతే భయం ఎందుకు? కసిరెడ్డి నిర్దోషి అని జగన్‌రెడ్డి వాయిస్‌గా చెప్పుకునే సాక్షి మీడియా చెబుతోంది. దుబాయి నుండి మారు పేరుతో వచ్చి ఇక్కడ దొరికిన వ్యక్తి ఎలా నిజాయితీ పరుడు అవుతాడు? అసలతను దుబాయి ఎందుకు వెళ్లారు? దుబాయి వెళ్లడం వెనక మర్మం ఏంటి?  దుబాయిలో దర్యాప్తు జరిగితే అటు సిట్ దెబ్బ, ఇటు దుబాయి దెబ్బ.. అటు చెంప దెబ్బ ఇటు గోడ దెబ్బ అన్నట్లు ఉంటుంది దోపిడీదారులకు. అందుకే తన అవినీతి పేపర్‌ను అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. నిర్దోషులను అరెస్ట్ చేస్తే కోర్టుకు వెళ్లి నిరూపించుకోవాలి. అయితే చట్టం తెలిసి తానొక పేరుమోసిన న్యాయవాదినని చెప్పుకొంటున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు.. ఐఏఎస్‌లను, ఐపీఎస్‌లను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడు. అంబటి లా చదువుకున్నాడా.. లా చదువు 'కొన్నాడా'? ఐపీఎస్ అధికారి అయినంత మాత్రాన పీఎస్‌ఆర్ ఆంజనేయులు చట్టానికి అతీతుడా? ప్రజా సొమ్ముల దిగమింగడమే కాక నీతులు మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని వర్ల దుయ్యబట్టారు.



## రాజమండ్రి మేధావి తపన దేనికోసం..

తానో మేధావినని, సర్వశాస్త్రాలు తనకు తెలుసునని గోడమీద పిల్లిలా ఉంటూ, తన దివంగత నాయకుడి కొడుక్కి ఏదోరకంగా సాయం చేయాలని, మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని రాజమండ్రికి చెందిన ఓ పెద్దమనిషి తపనపడుతున్నాడు. ఐపీఎస్‌లు కోట్లాది రూపాయలు కొట్టేస్తే వదిలేయాలా? లా చదివి చట్టం తెలిసి ప్రజలను తప్పుదారి పట్టిస్తారా? ఓపెన్ రికార్డు ఉన్నా.. దోషులకు సపోర్ట్‌గా మాట్లాడటం ఏంటి? నిజాలు బయటిపడి అరెస్టులు అవుతుంటే ఇప్పుడు తేలుకుట్టిన దొంగల్లా ఆ ఇద్దరు కిమ్మనడం లేదు. పత్రిక చేతిలో ఉందని, తనకు ఛానల్ తనకు ఉందని తాము నిర్దోషులమని ఎన్ని అసత్య కథనాలు రాసుకున్నా, చెప్పుకున్నా ప్రజలు నమ్మరు. మొదటి అరెస్ట్ నుండి కేసుల వివరాలు, రిమాండ్ రిపోర్టు విషయాలు క్షుణ్ణంగా బయటకు వచ్చిన నేపథ్యంలో మీ పత్రికలో, ఛానల్ లో ఎంత గగ్గోలు పెట్టినా సిట్ దర్యాప్తులో వాస్తవం తేలిందని.. వేలాది కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రజలంతా నమ్ముతున్నారని వర్ల స్పష్టం అన్నారు.

## వైసీపీ హయాంలో మాఫియా పాలన

బాహుబలి, ఆర్ ఆర్ ఆర్, పుష్ప సినిమాలకు వచ్చిన డబ్బుల కంటే ఎక్కువగా జరిగిన రూ.90 వేల కోట్ల మద్యం వ్యాపారంలో రూ.18 వేల కోట్లను దోచుకున్నట్లు తెలుస్తోంది. ఇది మొత్తం బయటకు రావాలి. ఎవరెవరు ఎంతెంత దోచుకున్నారో అంతా బయటకు తియ్యాలి. వందకోట్ల రూపాయల అవినీతికే ఢిల్లి లిక్కర్ స్కామ్‌లో ముఖ్యమంత్రి, ఇతర ముఖ్యనాయకులు అక్కడ అరెస్ట్ అయ్యి జైలుకెళ్లారు. మీరు రూ. 3,200 కోట్లు కొట్టేసి నిర్దోషులమని గగ్గోలు పెట్టడంలో అర్థం ఉందా? తప్పు చేయకపోతే కోర్టులో తేల్చుకోండి అంతేకాని అబద్దాలను మీ పత్రికలో రాసి ఎందుకు ప్రజలను తప్పుదారి పట్టిస్తారు? అన్ని ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లో జరగాలని ప్రధాని మంత్రి, కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే మద్యంలో మాత్రం కేవలం నగదు అమ్మకాలు మాత్రమే నడపడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి? ఈ ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పే ధైర్యం మీకు ఉందా ? కసిరెడ్డిని గట్టిగా విచారిస్తే.. సినిమాలో మాఫియా తరలించినట్లు మద్యంలో ఎంత, ఏ విధంగా తరలించింది బయటకు వస్తుంది. పోలీసులను కూడా వశపరుచుకొని చెక్‌పోస్ట్‌ల నుండి మద్యాన్ని దాటించారు. వైసీపీ హయాంలో ఐదు సంవత్సరాలు ప్రజా పరిపాలన జరగలేదు. ఒక డాన్, మాఫియా పరిపాలన జరిగింది. ఈ మద్యం స్కామ్ ఇంటర్నేషనల్ స్కాం. సిట్ విదేశాల్లో కూడా దర్యాప్తుచేయాల్సిన అవసరం ఉంది. నాడు ప్రతి చోట అవినీతే.. నేడు చంద్రబాబు పాలనలో పారదర్శక పాలన నడుస్తోందని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వంతో విద్యాభివృద్ధి



- మంత్రి కందుల దుర్గేష్ స్పష్టీకరణ
- "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్‌ను ఆవిష్కరించిన మంత్రి
- డీఎస్సీ అభ్యర్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని సూచన

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో అభివృద్ధి జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ఎంతో మందిని టీచర్లుగా తీర్చిదిద్దిన "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అకాడమీ పాఠ్యపుస్తకాల ఆధారంగా, ప్రస్తుత సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞాన, సాంఘిక శాస్త్రం ట్రై మెథడ్స్ మెటీరియల్‌ను రూపొందించిన విషయ నిపుణులు బాలరాజును అభినందించారు. దీంతో పాటు 1500కు పైగా బిట్స్ కలిగిన బుక్ లెట్ సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల్లో స్వీయ లోపాలు సవరించుకునే ప్రాక్టీస్ బిట్స్‌తో పాటు గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాలతో ఉన్న ఈ మెటీరియల్ అభ్యర్థులకు ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యార్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని, అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణా తరగతుల్లో డీఎస్సీ అభ్యర్థులకు అవసరమైన మెళకువలు అందించాలని తెలిపారు. సమాజాభివృద్ధిలో విద్యారంగానిదికీలకపాత్ర అని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి సర్కార్ తీసుకువచ్చినవిప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగానికి పునర్వైభవం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# టీడీపీకి అసలైన బలం కార్యకర్తలే

- అన్న ఎన్టీఆర్ పాలన దేశానికే ఆదర్శం
- టీడీపీ పాలన ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం
- మాచర్ల మినీ మహానాడులో మంత్రి గొట్టిపాటి



మాచర్ల (చైతన్యరథం): దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క తెలుగుదేశంపార్టీకి మాత్రమే ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో సోమవారం ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోటి మూడు లక్షల సభ్యత్వాలతో తెలుగుదేశం పార్టీ అత్యంత పటిష్టంగా ఉందని అన్నారు. కార్యకర్తలే బలమని నమ్మిన టీడీపీ దేశంలోనే తొలిసారిగా రూ.130కోట్లతో కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి కార్యకర్తలకు అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటోందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పార్టీ పెట్టిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశమేనని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు పరిపాలన ఒక స్వర్ణయుగమని కీర్తిం చారు. తెలుగు ప్రజలకు సంబంధించిన అనేక చారిత్రక నిర్ణయాలను కేవలం తెలుగుదేశం పార్టీయే అమలు చేసిందని వెల్లడించారు. పురుషులతో పాటు మహిళలకు కూడా ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి, అన్న ఎన్టీఆర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. తెలుగు దేశంపార్టీ స్థాపించిన తొలినాళ్లలో ఎలాంటి మెజారిటీ అయితే ఇచ్చారో అలాంటి మెజారిటీని 2024 కూడా తెలుగు ప్రజలు పునరావృతం చేశారన్నారు.

మన నాయకుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచిస్తారని, అదే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ఏ విధంగా దోచేయాలన్న దానిపై దృష్టి పెడతారని ఎద్దేవా చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందనడంలో ఏ మాత్రం సందేహం లేదని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సుమారు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 33 వేల కోట్ల రూపాయలు కేవలం సామాజిక భద్రతా పింఛన్లకు మాత్రమే ఖర్చు చేస్తున్నామని వివరించారు. వెయ్యి రూపాయిలు పింఛను పెంచేందుకు జగన్‌మోహన్‌రెడ్డికి ఐదేళ్లు పడితే... మన నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్క సంతకంతో పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచి ప్రతీ ఇంటికి పెద్దకొడుకు అయ్యారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీహామీని కూటమి ప్రభుత్వ నెరవేరుస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇందులో భాగంగానే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లాంటి కార్యక్రమాలను త్వరలోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మినీ మహానాడు కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయులు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శాప్ ఛైర్మన్ రవి నాయుడు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన

## - సర్వేపల్లి మినీ మహానాడులో మంత్రి ఆనం



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో సోమవారం నియోజకవర్గ స్థాయి మినీ మహానాడును అట్టహాసంగా నిర్వహించారు. వెంకటాచలం మండలం చెముడుగుంట సమీపంలోని శ్రీడ్స్ కళ్యాణ మండపంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. భారీగా హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ఆనం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. కనీసం గ్రామపంచాయతీల్లో ఒక్క రూపాయి కూడా లేకుండా నిధులను దారి మళ్లించింది. మన ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు కేటాయిస్తూ సుమారు రూ.1800 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు మంజూరు చేసింది. వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు రాష్ట్రానికి రాజధాని కూడా లేదు... అలాంటి అస్తవ్యస్త పరిపాలన ఐదేళ్లు కొనసాగింది. నేడు ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అని తెలిసేలా సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారు. రాజధానిని మార్చడానికి వీలు లేకుండా చట్టాన్ని కూడా రూపొందిస్తున్నారు. అపారమైన పరిపాలన అనుభవంతో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. జిల్లాలో ఎన్నడు లేని విధంగా రెండో పంటకు సాగునీరు అందిస్తున్నాం. గతంలో జిల్లాలో రెండో పంటకు కేవలం ఒక లక్షా అరవై వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించేవారు. ఈ ప్రభుత్వ హయాంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 5.24 లక్షల ఎకరాలకు సాగునీరు అందిసున్నామని మంత్రి ఆనం తెలిపారు.

## సింగరకొండ దేవస్థానాన్ని

# అభివృద్ధి చేస్తాం

- మంత్రి గొట్టిపాటి హామీ
- ప్రసన్నాంజనేయ స్వామి మహా కుంభాభిషేకంలో పాల్గొన్న మంత్రులు గొట్టిపాటి, డోలా

అద్దంకి (చైతన్యరథం): బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఆలయంలో సోమవారం నిర్వహించిన నూతన ధ్వజస్తంభ స్థాపన, మహా కుంభాభిషేకం కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తొలుత ఆలయం వద్దకు చేరుకోగా... స్థానిక అధికారులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి గొట్టిపాటి... స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా 1700 మందికి పైగా ముత్తయిదువులు ప్రకాశం జిల్లా వరప్రదాయిని అయిన గుండ్లకమ్మ నది నుంచి గంగా జలాన్ని సేకరించి అభిషేకం చేశారు.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... శిథిలావస్థకు చేరుకున్న స్వామి ఆలయాన్ని తిరిగి నిర్మించినట్లు తెలిపారు. నేడు జీవ ప్రతిష్ఠ చేసినట్లు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు వస్తుంటారని చెప్పారు. రానున్న రోజుల్లో సింగరకొండను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తుడు రాసిన 'సింగరకొండ క్షేత్ర వైభవం' పుస్తకాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు.



# క్రీడల్లో ఏపీని అగ్రగామిగా నిలబెట్టాలి



- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపు
- కర్రసాము క్రీడాకారులకు అభినందన

విజయవాడ (చైతన్యరథం): క్రీడల్లో ఏపీని అగ్రగామిగా నిలబెట్టి రాష్ట్ర, దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో సిలంబమ్(కర్రసాము) క్రీడాకారులు సోమవారం శాప్ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిలంబమ్ క్రీడాకారులు మాట్లాడుతూ ఏలూరు జిల్లా కలిదిండిలో ఏప్రిల్ 30వ తేదీన జరిగిన స్టేట్ లెవల్ సిలంబమ్ ఛాంపియన్‌షిప్–2025 పోటీల్లో వారు సాధించిన విజయాలు, పతకాల గురించి శాప్ ఛైర్మన్‌కు వివరించారు. ఎస్వీఆర్కే ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 73 గోల్డ్ మెడల్స్, 16 సిల్వర్ మెడల్స్, 5 బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, వారికి కావాల్సిన క్రీడా సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర,దేశ గౌరవాన్ని పెంచాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సిలంబమ్ కోచ్‌లు శ్రీకాంత్, వర్మ, సిలంబమ్ అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.




# కొండపిలో ఘనంగా తిరంగా ర్యాలీ

**- పాల్గొన్న మంత్రి డోలా, మ్యారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**

కొండపి (చైతన్యరథం): పహల్గాం ఉగ్రదాడి అనంతరం జరిగినయుద్ధంలో భారత సైనికులు చూపిన పోరాట స్ఫూర్తికి యావత్ దేశం గర్విస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో మన సైనిక దళాలకు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం ప్రకాశం జిల్లా కొండపిలో ప్రభుత్వ భవన కాంప్లెక్స్ నుండి సీతారామ కళ్యాణమండపం వరకు భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, మ్యారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ....ఉగ్రవాదం ప్రపంచానికి పెను విపత్తు, ఉగ్రవాదాన్ని అణచివేయాల్సిందేనన్నారు. పహల్గాంలో మన దేశ పౌరులపై జరిగిన ఉగ్రదాడికి బదులుగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్‌ని భారత సైన్యం విజయవంతంగా పూర్తి చేసింది. యుద్ధంలో మన దేశ సైనికులు చూపిన పోరాట స్ఫూర్తికి యావత్ దేశం మొత్తం గర్విస్తోంది. యుద్ధంలో మరణించిన అనంతపురం జిల్లాకు చెందిన వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచిందని మంత్రి డోలా తెలిపారు.

# వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులు

**- వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు**

అమరావతి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి సోమవారం అర్జీదారులు పోటెత్తారు. భారీగా తరలివచ్చిన వెల్లువెత్తిన అర్జీ దారుల నుండి శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలానికి చెందిన టి. లక్ష్మిరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను 2019లో సిమెంట్ రోడ్డు వర్క్ లు చేశానని దానికి సంబంధించిన బిల్లులు రాలేదని, దయ చేసి బిల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.

నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం గార్లదిన్నె గ్రామంలో గ్రామ కంఠ భూములను కొందరు కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కుమ్మరి రామపుల్లయ్య విజ్ఞప్తి చేశారు.

విజయనగరానికి చెందిన యాగాటి వరలక్ష్మి విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వస్తున్న స్థలాన్ని పక్కవారు ఆక్రమించుకొని శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని చర్యలు తీసుకొని తమ భూమి కబ్జా కాకుండా చూడాలని కోరారు.





పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండల కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసి.. స్థానిక పేద బీసీ విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలవాలని డి. శ్రీనివాసరావు అనే వ్యక్తి అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

కర్నూలు జిల్లా ఆదోని మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మసాపురం అంజనయ్య విజ్ఞప్తి చేస్తూ.. రీ సర్వేలో తన భూమిని మల్లేసప్ప కబ్జా చేశాడని.. తనకు న్యాయం చేయాలని కోరారు.

తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిక మండలం కళ్లివెట్టు గ్రామ పరిధిలో 21 ఎకరాల అటవీభూమిని కల్కి ట్రస్టువారు ఆక్రమించుకున్నారని వారి ఆక్రమణ నుండి భూమిని విడిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని ఒంగోలుకు చెందిన నార్నె వెంకటసుబ్బయ్య గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.





# విజయనగరంలో ఉగ్ర జాడలు...

## అడవిలో బాంబు ట్రయల్స్

● సౌదీ నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేస్తున్న విజయనగరానికి చెందిన సిరాజ్, సికింద్రాబాద్‌కు చెందిన సమీర్... అరెస్టు చేసిన పోలీసులు... షాక్‌కు గురిచేస్తున్న రిమాండ్ రిపోర్టు



విజయనగరం (చైతన్యరథం): ఉగ్ర కుట్ర కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సౌది నుంచి వచ్చే ఆదేశాలను సిరాజ్, సమీర్ అమలు చేస్తున్నట్లు దర్యాప్తు సంస్థలు, పోలీసులు గుర్తించారు. రంపచోడవరం అటవీ ప్రాంతంలో బాంబు పనితీరుపై సిరాజ్ రిహార్సల్ చేసినట్లు తేల్చారు. గత ఆరు నెలల్లో సిరాజ్ మూడు సార్లు సౌదీ వెళ్ళినట్లు పోలీసులకు వివరాలు అందాయి. టిఫిన్ బాక్స్ బాంబులు తయారు చేయాలని సిరాజ్, సమీర్‌కు సౌదీ నుంచి ఆదేశాలు వచ్చినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆరుగురు వ్యక్తులు ఇన్స్టాగ్రామ్ గ్రూపు క్రియేట్ చేసుకున్నారని.. సిరాజ్, సమీర్‌తో పాటు టీంలో కర్ణాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నట్లు తేలింది. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఆరుగురు గ్యాంగ్ కలిసి ఉన్నట్లు గుర్తించారు. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి వచ్చే ఆదేశాలు అమలు చేయడంపై మీటింగ్ పెట్టుకున్నట్లు తెలుస్తోంది. టిఫిన్ బాక్స్ బాంబులు తయారు చేయాలని ఇద్దరికీ ఆదేశాలు రాగా.. మిగతా నలుగురికి బాంబులు పెట్టే టార్గెట్లు గుర్తించాలని ఆదేశాలు వచ్చినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. హైదరాబాద్, విజయనగరంలో ఉగ్రకుట్రకు తెరలేపిన ఘటనలో ఓ వైపు ఎన్ఐఏ, మరోవైపు లా అండ్ ఆర్డర్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇద్దరు వ్యక్తులను విజయనగరం పోలీసులు అరెస్ట్ చేశారు. విజయనగరానికి చెందిన సిరాజ్, సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సమీర్‌లను అరెస్ట్ చేసిన తర్వాత.. వారి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలను ప్రస్తావించారు. కొంత కాలంగా ఇన్స్టాగ్రామ్‌లో ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేసి ఆరు మంది ఆ గ్రూప్‌లో ఉన్నారని, వీరికి సౌదీ అరేబియాలో ఉన్న ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలు పెట్టుకుని వారిచ్చే ఆదేశాలతో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. సౌది నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేయడమే వీరి పాత్ర అని పోలీసుల విచారణలో తేలింది.

## బొబ్బిలి మున్సిపాలిటీ కూటమి కైవసం



బొబ్బిలి (చైతన్యరథం): బొబ్బిలి పురపాలక సంఘం అధ్యక్షుడిగా టీడీపీకి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ రామ్భర్కీ శరత్‌బాబు ఎన్నికయ్యారు. గతనెల 29న వైసీపీకి చెందిన పుర అధ్యక్షుడు సావు మురళీకృష్ణారావుపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. అనంతరం నూతన అధ్యక్షుడిగా శరత్ను కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే బేబీనాయన, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షులు సుజయ్ కృష్ణ రంగారావు, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులు లక్ష్మీనాయుడు ఆయనను అభినందించారు. ఎన్నికల అధికారి ఆర్డీఓ రామ్మోహన్‌రావు నుంచి ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు ధ్రువపత్రం అందుకున్నారు.

## జంగారెడ్డి గూడెంలో మరణాలు... టాస్క్‌ఫోర్స్‌ను ఏరాటు చేసిన ప్రభుత్వం

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 2022 మార్చిలో కల్తీ మద్యం కారణంగా చోటు చేసుకున్న మరణాలపై లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందానికి ఏలూరు ఎస్పీ కిశోర్ నేతృత్వం వహించగా.. ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వేణు ప్రభుకుమార్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సభ్యులుగా ఉంటారు.

## మూడు రోజులు భారీ వర్షాలు... ఆందోళనలో అన్నదాతలు



విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, కాకినాడ, జిల్లాల్లో ఈ నెల 22 వరకు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే అన్నదాతలు చేతికొచ్చిన వరి పంటలను కల్లాల ల్లోనూ, వరి చేలలోను కుప్పల రూపంలోనూ నిల్వ చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వరి ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ నిబంధనలు తొలగించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. తేమశాతం 15 ఉన్న 19 ఉందంటూ కొందరు రైస్ మిల్లర్లు ధాన్యం ధర తగ్గించి దోపిడీకి ప్రయత్నిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని తేమ నిబంధనలను తొలగించి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

## 22న శ్రీకాకుళంలో మినీ మహానాడు... ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు కలమట

శ్రీకాకుళం (చైతన్యరథం): ఈనెల 22న నిర్వహించే మినీ మహానాడును జయప్రదం చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డులోని జిల్లాపార్టీ కార్యాలయంలో మినీమహానాడు ఏర్పాట్ల సన్నా హాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగేకార్యక్రమానికి కేంద్ర,రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గసభ్యులు, ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో మెంద దాసునాయుడు, పీఎంజే బాబు, మాదారపు వెంకటేష్, పాండ్రంకిశంకర్, కొమ్మనాపల్లి వెంకటరామరాజు, తోణంగి వెంకన్నయాదవ్, ఎస్వీ రమణమాదిగ, విభూది సూరిబాబు, కవ్వాడి సుశీల, బోనిగి భాస్కరరావు పాల్గొన్నారు.



## విశాఖ ఉప మేయరు ఎన్నిక వాయిదా

విశాఖపట్నం (చైతన్యరథం): మహా విశాఖ నగర పాలక సంస్థ ఉప మేయరు ఎన్నిక కోరం లేక వాయిదా పడింది. సోమవారం ఉదయం 11 గంటలకు సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి 56 మంది సభ్యులు హాజరుకావాల్సి ఉండగా, 54 మంది మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేక ప్రత్యేక సమావేశం వాయిదా పడింది. తిరిగి ఈ సమావేశాన్ని మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : తోయక



కురుపాం (చైతన్యరథం): గిరిజన ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధే ధ్యేయంగా పనులు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం కురుపాం మండలంలోని గుజ్జువాయి గ్రామం నుంచి దేరింగ్ పాడు గ్రామం వరకు రూ.2.84 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్లు లేని గ్రామాల గురించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి, గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ జి. శ్రీనివాసరావు, జేఈఓ నాగేశ్వరరావు, ఎంపీడీవో జె. ఉమామహేశ్వరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పల్లా



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ జంక్షన్లో సోమవారం టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత సీఎం నందమూరి తారక రామారావు నూతన విగ్రహాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ జెండాని ఎగరవేశారు. రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీకి కార్యకర్తలే బలం : బోనెల



పార్వతీపురం (చైతన్యరథం): కార్యకర్తలే తెలుగుదేశంపార్టీ బలమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యకర్తలే టీడీపీకి బలం అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ వంటివి ప్రవే శపెట్టిన మొట్టమొదటి పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. గత 30 ఏళ్ల నుంచి ఒక లెక్క. ఇప్పటి నుంచి ఒక లెక్క అని, కార్యకర్తలు ఏ క్షణంలోనైనా తనను కలిసి సమస్యలు తెలపవచ్చన్నారు. పార్వతీపురానికి మహాప్రీతి కంపెనీ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నా మని తెలిపారు. ముందుగా పలువురు కళాకారులు నాటికలను ప్రదర్శించారు. ఎమ్మెల్యే వారిని సన్మానించి, నగదు బహుమతిని అందజేశారు. ఈసందర్భంగా టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని ఎమ్మెల్యే వివరించారు. ఎన్ఆర్జీఎస్ పథకంలో పార్వతీపురం నియోజకవర్గానికి రూ.70 కోట్లు నిధులు తీసుకొచ్చి, సీసీ, బీటీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మించామని చెప్పారు. చినఅంకలాం నుంచి బర్లి వరకు రూ.9 కోట్ల నిధులతో సాగునీరు అందించేందుకు ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. మున్సిపాలిటీలో తాగునీరు అందించేందుకు రూ.80 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. జంఘావతి నుంచి మున్సిపాలిటీకి తాగునీరుకు ప్రతిపాదించామని, జంఘావతికి రూ.51 కోట్లు నిధులు మంజూరు చేశా మని ఆయన వివరించారు. జిల్లా కేంద్రంలో అధునా తన ఆసుపత్రి నిర్మాణానికి రూ.52 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో పులిగుమ్మి నుంచి లేదా హెచ్.కారాడ వలస నుంచి శివిని వరకు బైపాస్ నిర్మాణానికి రూ.700 కోట్లతో ప్రణాళికలు పంపించామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు బొడ్డు పైడిరాజు, పార్టీ నాయకులు జి.వెంకటనాయుడు, గుంట్రెడ్డి రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు బోను చంటి, రౌతు వేణు, పెంకి వేణు, టీడీపీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా : వేగుళ్ళ



●చేసిన అభివృద్ధిని ప్రచారం చేయాలి...

●ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది...

●రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

●మినీ మహానాడులో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

మండపేట (చైతన్యరథం): వచ్చే ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాననీ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట సీతారామ కమ్యూనిటీ హాల్లో ఆదివారం సాయంత్రం ఆయన ఆధ్వర్యంలో మినీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎం.ఎల్.సి వి.వి.వి చౌదరి గారు పాల్గొన్నరు. నియోజకవర్గం నలుమూలలు నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చారు. దీంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. తొలుత దివంగత నేత, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆపరేషన్ సింధూర్‌లో ప్రాణాలర్పించిన వీర జవాన్‌ల ఆత్మకు శాంతి చేకూరాలని సభ మొత్తం 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ అరాచకం కారణంగా రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయిందన్నారు. జగన్ 100 రూపాయలు అప్పు తెస్తే వాటిలో పది రూపాయలు ఖర్చుపెట్టి మిగిలిన 90 రూపాయలు తన జేబులో వేసుకున్నాడన్నారు. ఈ విధంగా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడన్నారు. అయితే దార్శనికుడు చంద్రబాబు ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారన్నారు. ఇన్ని కష్టాల్లోనూ ఇచ్చిన హామీలకు కట్టుబడి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీ ప్రభుత్వం 4 సంవత్సరాల 3 నెలలు సమయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల వెనక్కి వెళ్లి పాత బకాయిలు కూడా చెల్లించడం జరిగిందన్నారు. అమ్మఒడి పథకాన్ని వైసీపీ ప్రభుత్వం కేవలం మూడేళ్లు మాత్రమే ప్రజలకు ఇచ్చిందని, అది కూడా అనేక మందికి వివిధ సాకులు చూపి ఎగ్గొట్టి కొందరికి మాత్రమే ఇచ్చిందన్నారు. ఈ విషయాలను కూటమి శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. జూన్ నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను చంద్రబాబు అమలు చేయనున్నట్లు చెప్పారు. అలాగే ఆగష్టు నెలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేయనున్నారని చెప్పారు. అదే విధంగా గ్యాస్ సిలెండర్ కు డబ్బులు చెల్లించినా ప్రజలకు అది తెలియడం లేదని, అందుకే ఇకపై మూడు సిలెండర్ ల బిల్లులు ఒకేసారి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేకపోవడంతో కొన్ని పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఒక ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం కొంత తేరుకుంటుందని చెప్పారు. అప్పుడు నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని, అదంతా త్వరలోనే మీరంతా చూస్తారని ఎమ్మెల్యే చెప్పారు. తాను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానంటే అందుకు మీ అందరి కృషే కారణమని, ఇంతకు ప్రతిఫలంగా ప్రతీ కార్యకర్తకు తాను అండగా నిలబడి వారి ప్రతి కష్టంలో తోడుగా ఉంటానని పేర్కొన్నారు.

# టీడీపీ కోసం పనిచేసే వారికే పట్టం కడతాం : అయితాబత్తుల

అమలాపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో కష్టించి పనిచేసిన పార్టీ నేతలను, కార్యకర్తలను గుర్తించి తగు రీతిలో వారికి అవకాశాలు కల్పిస్తామని టీడీపీకి చెందిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను సంస్థాగతంగాను, వివిధ నామినేటెడ్ పదవుల్లోను నియమించడానికి సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారు. అమలాపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల టీడీపీ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ స్థాయి మహానాడును ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆనందరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అమలాపురం పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే పంటకాల్వపై ఈదరపల్లి-నడిపూడి వద్ద రెండు వంతెనలు నిర్మిస్తున్నామని, రానున్న రోజుల్లో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని మరికొన్ని చోట్ల వారధులు నిర్మించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమలాపురం పట్టణంలో అభివృద్ధికి నోచుకోలేదని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత పట్టణాన్ని అన్ని రంగాల్లోను అభివృద్ధి చేస్తున్నానన్నారు. నియోజకవర్గ స్థాయిలో టీడీపీ, వివిధ అనుబంధ సంస్థలకు చెందిన ప్రతినిధులు చేస్తున్న కృషిని అటు పార్టీ, ఇటు తాను గుర్తించడం జరుగుతుందని, సమయం వచ్చినప్పుడు అందరికీ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈనెల22న అమలాపురంలో జిల్లా స్థాయి మినీ మహానాడు నిర్వహించడానికి పార్టీ నిర్ణయించిందని, ఆ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపేది కూటమి ప్రభుత్వమే

●కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మిని మహానాడు



కొత్తపేట (చైతన్యరథం): రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపేది, సంక్షేమాన్ని అందరికి అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం కొత్తపేట కాపు కళ్యాణమండపం నందు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు సత్యానందరావు మాట్లాడుతూ... 42 ఏళ్ల పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పార్టీ పెదపండుగ మహానాడును కడపలో నిర్వహించేందుకు పార్టీ అధినాయకత్వం సిద్ధమైందని, ఈ నెల 27 నుంచి 29 తేది వరకు జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలో 56,789 నందు సభ్యత్వాలు నమోదయ్యాయని, నియోజకవర్గంలో 262 పోలింగ్ బూత్‌లకు గాను... 8,396 మంది కుటుంబ సంక్షేమ సారదులుగా నియమితులయ్యారని అన్నారు. 262 బూత్‌లకు కన్వీనర్లు, 262 మంది, బూత్ కో కన్వీనర్లు నియమితులయ్యారని తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి 51 యూనిట్‌లకు 51 మంది యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, 51 మంది కో ఇన్‌ఛార్జ్‌ల నియామకం జరిగింది. నియోజకవర్గంలో 10 క్లస్టర్‌లకు గాను పదిమంది క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు పదిమంది కో ఇన్‌ఛార్జ్‌లు నియమితులయ్యారు. ఒక పోల్ కోఆర్డినేటర్ నియామకం జరిగింది. 57 గ్రామాలకు గ్రామపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నియమించుకోవడం జరిగింది. కార్యవర్గాలను ఎంపిక చేసుకున్నామని, గ్రామస్థాయిలో మెయిన్ కమిటీతో పాటు తెలుగు మహిళ, తెలుగు యువత, బిసి సెల్, ఎస్సీ సెల్, తెలుగు రైతు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నియమించుకున్నామన్నారు. మండలాలకు సంబంధించి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శితో పాటు ఇద్దరు ఉపాధ్యక్షులు, ముగ్గురు కార్యనిర్వాహక కార్యదర్శిలు, ముగ్గురు కార్యదర్శిలు కోశాధికారితో కలిపి పదిమంది కమిటీ ఏర్పాటు చేయాలని, తదుపరి మండలంలో 14 అనుబంధ సంఘాలు ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఇటీవల మరణించిన కార్యకర్తలకు మహానాడు ద్వారా సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేయడం జరిగింది. నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలన కాలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, రావులపాలెంలో ట్రామో సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటుగా... రాజవరం, పొదలాడ రోడ్డు ర్యాలీ నుండి పులివెందుల వరకు డబల్ రోడ్డు వేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసుపు పండుగ మహానాడును విజయవంతం చేయాలి

●రూరల్ నియోజకవర్గ మహానాడు సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు కడపలో నిర్వహించబోయే తెలుగుదేశం పార్టీ పెదపండుగ మహానాడును విజయవంతం చేయాలని రాజమహేంద్రవరం నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు, ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరాం కిరణ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రియాంక గార్డెన్స్‌లో మిని మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు డొక్కా నాద్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిరాం కిరణ్ మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో అటు రాష్ట్రంలోనూ... ఇటు నియోజకవర్గంలోనూ అభివృద్ధి కుంటుపండిందన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాతనే నియోజకవర్గంలో సుమారు రూ.100కోట్లతో అభివృద్ధి పనులను శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా రోడ్లు, డ్రైనేజిలు, మంచినీటి, మరియు విద్యుత్ వంటి మౌలిక వసతులను కల్పనతో పాటుగా పెద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నరని కిరణ్ తెలిపారు. అనంతరం మహానాడు వేదికగా నాలుగు తీర్మానలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కడియం మండల ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, చైర్మన్ మార్ని వాసుదేవ్, కడియం మండల అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరక్టర్ వాసిరెడ్డి రాంబాబు, టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, బోడపాటి గోపి, చెల్లుబోయిన శ్రీను,షేక్ సుభాన్, పండూరి అప్పారావు, గోందేసి మాధవి లత, ముత్తబాత్తుల విజయ తదితరులు పాల్గొన్నారు.

# భారత త్రివిధ దళాలకు మద్దతుగా

## కొయ్యలగూడెంలో తిరంగా ర్యాలీ



పోలవరం (చైతన్యరథం) : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం కేంద్రంలో సోమవారం కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత త్రివిధ దళాలకు మద్దతుగా కొయ్యలగూడెం మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రేకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. కొయ్యలగూడెం ప్రధాన కూడలి నుండి రోటరీ క్లబ్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా జయహెూ ఆపరేషన్ సింధూర్, భారత్ మాతాకి జై, అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో గత నెల 22న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు మృతి చెందారని, దీంతో ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలను భారత ధ్వంసం చేసిందని, ఆ దాడిలో వంద మందికి పైగా టెర్రరిస్టులు హతమయ్యారని అన్నారు. ఆపరేషన్ సింధు సక్సెస్ అవడంతో తిరంగా ర్యాలీని నిర్వహించినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి ప్రమాద భీమా రూ.5 లక్షలు అందజేత

అనపర్తి (చైతన్యరథం): రంగంపేట మండలం కోటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త అర్జంగి ఆనందరావు ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబ సభ్యులకు సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు (ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్) ప్రమాద భీమా ద్వారా రూ.5,00,000 చెక్కును కార్యకర్త కుటుంబ సభ్యులకు నియోజకవర్గ టీడీపీ యువనాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి అందజేశారు. అర్జంగి ఆనందరావు లాంటి కార్యకర్త మనకు దూరం కావడం దురదృష్టకరమని, బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట మండలం, కోటపాడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా టీడీపీ కార్యకర్తల సంక్షేమనిధి

**●ఇద్దరి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కు అందజేసిన జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): దేశంలోనే మరే రాజకీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశానికి మాత్రమే కార్యకర్తల సంక్షేమనిధి ఉందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కుటుంబంగా భావించే సంస్కృతి తెలుగుదేశం సొంతమన్నారు. పార్టీ అధిష్ఠానంతో పాటు నాయకులంతా కూడా వారికి అండగా ఉంటారన్నారు. ఇటీవల ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు సోమవారం రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అందజేశారు. వినుకొండ మండలం చీకటీగలపాలేనికి చెందిన అన్నెం బ్రహ్మారెడ్డి, బొల్లాపల్లి మండలం రేమిడిచర్లకు చెందిన ఖాసింసా ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు జీవీ ఆంజనేయులు బీమా చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కార్యకర్తలకు ఏం కష్టం వచ్చినా కుటుంబ పెద్దల్లా ఆదుకుంటున్నారి అన్నారు. వ్యక్తిగత శ్రద్ధతో పాటు వ్యవస్థాగతంగా కార్యకర్తలకు భరోసా ఉండాలనే బీమా సదుపాయం కూడా ఏర్పా చేశారన్న జీవీ ఏటా ఆ ప్రీమియం మొత్తం పార్టీనే చెల్లిస్తుందని చెప్పారు. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక ఇలాంటి పలు విప్లవాత్మక నిర్ణయాల్ని తీసుకున్నారని తెలిపారు. కోటి మంది కార్యకర్తలకు ఒకేసారి బీమా కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం' అని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదంలో కార్యకర్త మరణిస్తే 15 రోజుల్లో ఆ సమాచారాన్ని తెలపాలని, 30 రోజుల్లో ధ్రువపత్రాలు తీసుకొని నామినీ స్వయంగా వినుకొండలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పార్టీ సభ్యత్వం తీసుకొన్న కార్యకర్త ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి రూ.5లక్షలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మానుకొండ శివప్రసాద్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో మినీమహానాడు పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట (చైతన్యరథం): తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నరసరావుపేట నియోజకవర్గం పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మినీ మహానాడు కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా పాల్గొన్నారు. అన్న ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్ రావు విగ్రహాలకు పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈనెల 27,28,28 తేదీలలో తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమనికి నరసరావుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



## పెనమలూరు మినీ మహానాడుకు పోటెత్తిన టీడీపీ శ్రేణులు

పెనమలూరు (చైతన్యరథం): ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో పోరంకి ఎల్ఎన్ గార్డెన్స్‌లో నిర్వహించిన మినీ మహానాడుకు వేలాదిగా టీడీపీ కార్యకర్తలు తరలివచ్చారు. టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, పార్టీ పరిశీలకుడు జువ్వాది రామకృష్ణ, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, టీడీపీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు మాట్లాడుతూ టీడీపీకి ఉన్న కేడర్ ఏ పార్టీకీ లేదన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు షేక్ బుజ్జి, కొండా ప్రవీ ణ్, పీతా గోపీచంద్‌లు మాట్లాడుతూ... పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మారుపూడి ధనకోటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ అన్నే ధనయ్య, కోయ ఆనంద్‌ప్రసాద్, సంగెపు రంగారావు, తుమ్మలపల్లి హరికృష్ణ, శొంఠి శివరాంప్రసాద్, దాసరి హరినీడు, మేడసాని రత్నకుమారి, సూదిమళ్ల రవీంద్ర, వెనిగళ్ల కుటుంబరావు, జంపాన గుర్నాథం, దోనేపూడి రవికిరణ్, వల్లభనేని నాని, నెరుసు రాజ్యలక్ష్మి, కూనపరెడ్డి వాసు, వడ్లమూడి శుభశేఖర్, గొల్లి వసంత్ తదితరులు ఉన్నారు.

టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడిగా అనుమోలు ప్రభాకరరావు తిరిగి ఎంపికయ్యారు. పార్టీ విధేయుడిగా పేరున్న అనుమోలును అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా మినీ మహానాడు వేదికగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఎంపిక చేశారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అనుమోలు తెలిపారు.



## కోరం లేకపోవడంతో తిరువూరు ఛైర్మన్ ఎన్నిక నేటికి వాయిదా




తిరువూరు (చైతన్యరథం): నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. కోరం లేకపోవడంతో ఎన్నికను అధికారులు నేటికి వాయిదా వేశారు. ఎన్నికకు కేవలం ఏడుగురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. నగర పంచాయతీలో మొత్తం కౌన్సిల్ సభ్యులు 20 మంది ఉన్నారు. వారిలో కేవలం ఏడుగురు మాత్రమే ఎన్నికకు వచ్చారు. మిగిలిన వారు ఎవరూ కూడా హాజరుకాకపోవడంతో ఎన్నికను వాయిదా వేయాల్సి వచ్చిందని ఎన్నికల అధికారి చెప్పారు. కాగా.. తిరువూరు నగర పంచాయతీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. టీడీపీ, వైసీపీకి చెందిన సభ్యులతో పాటు వారి అనుచరులు కూడా ఎన్నిక జరిగే ప్రాంగణానికి రావడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల నేతలను, అనుచరులను ఎన్నికల ప్రాంగణం నుంచి చెదరగొట్టి ప్రశాంత వాతావరణాన్ని తీసుకొచ్చారు పోలీసులు. ఎన్నిక సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు. ఉదయమే ఎన్నిక ప్రాంగణానికి చేరుకోవడంతో టీడీపీ, వైసీపీ నేతల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి కౌన్సిల్ హాల్‌లోకి వెళ్లేందుకు వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నించారు. కానీ వారిని పోలీసులు అడ్డుకుని అక్కడి నుంచి చెదరగొట్టారు.

## వేలకోట్ల చెత్తపన్నులేసి, కోట్లటన్నుల చెత్తను పోగుపెట్టిన ఘనత జగన్ దే

**●అక్టోబర్ నాటికి డంపింగ్ యార్డుల్లోని చెత్త తొలగించి సుందరీకరించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**●చిలకలూరిపేట డంపింగ్ యార్డ్‌లోని 2లక్షల టన్నుల చెత్త తరలింపునకు రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నాం**



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజలపై వేలకోట్ల చెత్తపన్ను వేసి, కోట్లటన్నుల చెత్తను సద్వినియోగం చేయకుండా రాష్ట్రమంతా పోగుపెట్టిన అసమర్థ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని, చిలకలూరిపేట డంపింగ్ యార్డ్ పరిధిలోనే 2లక్షల టన్నుల చెత్తను గత ప్రభుత్వం పోగు పెట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం పట్టణ సమీపంలోని మానుకొండవారి పాలెం వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ప్రత్తిపాటి. నూతనంగా ఏర్పాటుచేసిన సీల్డ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ప్రారంభించారు. గతంలో నిల్వఉంచిన చెత్తతో పాటు, ఎప్పటికప్పుడు సేకరిస్తున్న చెత్తను  అక్టోబర్ లోపు పూర్తిగా తొలగించి డంపింగ్ యార్డ్ ను శుభ్రపరిచి, సుందరీకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని ప్రత్తిపాటి చెప్పారు. డంపింగ్ యార్డ్ ను బాగుచేసి, మంచి మొక్కలు నాటి చుట్టు పక్కల ఉండే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. 2 లక్షల టన్నుల చెత్తను వేరేచోటికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్న ప్రత్తిపాటి టన్నుకు రూ.750 చొప్పున రూ.13 నుంచి రూ.15కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు నిల్వఉంచిన చెత్తను పూర్తిగా తొలగించాక, మరలా వచ్చేచెత్తను కూడా ఎప్పటికప్పుడు చెత్తసేకరణ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి కార్యాచరణలో భాగంగానే చెత్త తరలింపున చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే రోజువారీ చెత్తను ఎప్పటికప్పుడు జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నామని, చెత్తరహిత స్వచ్ఛ చిలకలూరిపేట పట్టణమే ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్‌లో ఎక్కడా పట్టణంలో గానీ, డంపింగ్ యార్డ్‌లో గానీ చెత్తనిల్వలు లేకుండా చూడటమే ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల డంపింగ్ యార్డుల్లోని వ్యర్థాలను తొలగించి, వాటిని మంచి పార్కులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ప్రజల కోసం ఏమీ చేయకుండా చెత్తపన్నులు వేసి దోచుకున్నగత ప్రభుత్వానికి, ప్రజారోగ్యం దృష్ట్యా వారి సంతోషంకోసం జనావాసాల సమీపంలో చెత్తలేకుండా చేస్తున్న కూటమిప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ప్రత్తిపాటి సూచించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాకారంతో పాటు ప్రజల  ఆరోగ్యమే కూటమిప్రభుత్వానికి ముఖ్యమని ఆయన తెలిపారు. స్వచ్ఛ చిలకలూరిపేటలో భాగంగా వందరోజుల్లోనే స్థానిక డంపింగ్ యార్డ్‌ను సుందరీకరించి మంచి ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. డంపింగ్ యార్డ్‌లోని సిబ్బంది, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి, చెత్తసేకరణలో ఎదురవుతున్న సమస్యలు.. వాటి పరిష్కారంపై వారితో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ రహీం, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, గంగా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, ముల్లా కరిముల్లా, పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గంలో ఘనంగా మినీ మహానాడు




చీరాల (చైతన్యరథం): తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటేందుకు నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ.. తెలుగుదేశం పార్టీ..! అనతికాలంలో పార్టీని అధికారం వైపు నడిపించిన ధీశాలి అన్న ఎన్టీఆర్... ఆయన జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ.. ఈ నెల 27,28,29 తేదిలలో కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య పిలుపునిచ్చారు. సోమవారం చీరాల నియోజకవర్గ స్థాయి మినీ "మహానాడు"ను పట్టణంలోని గోలి సదాశివ కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ  సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలనే లక్ష్యంగా ఆవిర్భవించిన తెలుగుదేశంపార్టీ ఘనంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం, పార్టీ శ్రేణులకు పండగతో సమానమన్నారు. తెలుగుజాతి ఉన్నతి కోసం స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42 ఏళ్ల పాటు ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంతో పాటు, సంక్షేమాభివృద్ధిని బడుగుబలహీన వర్గాలకు అందించిందన్నారు. కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండయ్య కోరారు.

# ఘనంగా మార్కాపురం మహానాడు

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం నియోజకవర్గ మహానాడు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన సోమవారం పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఇటీవలే యుద్ధంలో అసువులు బాసిన భారత సైనికులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వివిధ అంశాలపై మాట్లాడారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వివిధ అంశాలపై కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని ప్రారంభోత్సవం చేసి శిలాఫలకం వేసి పోయారని విమర్శించారు. ఒక నాలుగు వేల కోట్లు వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమౌతుందని అలా పూర్తి కానీ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి అయిందని వైసీపీ నాయకులు మభ్యపెడుతున్నారన్నారు. దీన్ని



## పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

తెలుగుదేశం నాయకులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. 3000 రూపాయలు పెన్షన్ చేయడానికి 5 సంవత్సరాలు తీసుకున్న ఘనత గత వైసీపీ నాయకులదని అలాంటి వారు తమ ప్రభుత్వంపై విమర్శ చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికే తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన 4వేల రూపాయలు పెన్షన్‌ను అమలు చేశామన్నారు. నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎకౌంట్లో వేస్తున్నామని, మూడు సిలిండర్ల హామీని ఇప్పటికే అమలు చేశామని త్వరలోనే తల్లికి వందనం, రైతు భరోసా పథకమును అమలు చేయబోతున్నామని, వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేస్తామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లను తమ ప్రభుత్వ హయాంలో వేస్తున్నామని అన్నారు. కొనకనమిట్ల మండలంలో 500 కోట్ల రూపాయలతో బయోగ్యాస్ ప్లాంటును రిలయన్స్ వారి సహకారంతో త్వరలోనే స్థాపిస్తామని దానికి వారు వేలమంది ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని అన్నారు. తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఏపీఐఐసీ వారి సహకారంతో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని తద్వారా వందల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతి ఒక్కటి తప్పకుండా గెలవాలని కోరారు. కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు భారీగా విచ్చేసారు.




# కనిగిరిలో హోరెత్తిన తిరంగా యాత్ర

కనిగిరి, (చైతన్యరథం): కనిగిరి నియోజకవర్గములో ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా భారత త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి ఆనంతో మాలేపాటి భేటీ

నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని సోమవారం నెల్లూరులోని ఆయన నివాసంలో ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# జనానికి జవాబుదారీగా పనిచేద్దాం

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపు
## కష్టపడే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా

నెల్లూరు, (చైతన్యరథం): రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిధర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల శ్రమతోనే టీడీపీ గెలుపు




సాధ్యమైందన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా తనను నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనతో సింహపురికి మంచిరోజులు వచ్చాయన్నారు. రాష్ట్రానికి ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపద్బాంధవుడిగా మారారన్నారు. అయన పాలనలో అన్ని వ్యవస్థలూ గాడిన పడతాయన్నారు. ఆదరించి అక్కున చేర్చుకున్నా రూరల్ ప్రజలకు జవాబుదారీగా ఉంటామని శ్రేణులకు పిలుపునిచ్చారు. కష్టం చేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానన్నారు. నిరంతరం ప్రజలమధ్యలోనే ఉంటామన్నారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ కు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వస్తుందని చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడులో పాల్గొన్న మంత్రి డాక్టర్ డోలా

కొండపి, (చైతన్యరథం): కొండపి లోని శ్రీ సాయి సీతారామ కళ్యాణ మండలం నందు ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డా॥ డోలా బాలా వీరాంజనేయ స్వామి గారితో కలిసి పాల్గొన్న రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మరియు ఆరు మండలాల నాయకులు, క్లస్టర్ బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పారిశ్రామికాభివృద్ధికి ఎమ్మెల్యే కాకర్ల కృషి

## ఉదయగిరి టీడీపీ మహానాడులో చేజర్ల వెల్లడి

ఉదయగిరి, (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ అధ్యక్షతన సోమవారం ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో వ్యవస్థలన్నీ గాడి తప్పాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 11 నెలల కాలంలో ఈ వ్యవస్థలు అన్నింటినీ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోందని వెల్లడించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి పునః ప్రారంభం చేసింది.పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 2014 - మధ్య తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు.




అటుతరువాత అధికారంలోకి వచ్చిన జగనమోహన్ రెడ్డి బెదిరింపులతో పరిశ్రమలు అన్ని ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడం కోసం పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. 11 నెలల కూటమి ప్రభుత్వంలో దాదాపు 5 లక్షలు కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు కుదిరాయన్నారు. విద్యావంతుడు కాకర్ల సురేష్ పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలనే తలంపుతో విదేశాల్లో మంచి వ్యాపారాలను వదులుకొని రాజకీయాలలోకి వచ్చి మీ అందరి ఆశీస్సులతో ఉదయగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. కేవలం 11 నెలల కాలంలో దాదాపుగా రూ.200 కోట్లు రూపాయలు నిధులు తెచ్చారన్నారు. వింజమూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు. దీనివల్ల దాదాపు 5 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగాలు రానున్నాయన్నారు. గ్రామ పంచాయతీ లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. దాంతో గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. గ్రామాలలో గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పాలనలో చేయలేని అభివృద్ధిని, కూటమి ప్రభుత్వం 11నెలల్లో చేసి చూపించిందన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు నిర్మించిందన్నారు.

# కోలాహలంగా కనకదాసు పురస్కార ప్రదానం

## పాల్గొన్న హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

పుట్టపర్తి, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పుట్టపర్తి సాయి ఆరామంలో శ్రీ కనకదాసు ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, కురుబ సంఘం నాయకులు, అతిరథ మహారథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు పాల్గొన్న సత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఓట్లు వేస్తారా లేదా అని చూసి రోడ్లు వేస్తారా

**సొంత మండలంలో రోడ్లు వేయించుకోలేని దద్దమ్మ తోపు ప్రకాష్ రెడ్డి, రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని మర్చిపోలేదు, వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం**

రాప్తాడు, (చైతన్యరథం): సొంత మండలంలో కూడా గ్రామాలకు రోడ్లు వేయించలేని దద్దమ్మ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విరుచుకుపడ్డారు. కనగానపల్లి మండలం, బాళేపాళ్యం - నెమలివరం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన 3కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి రోడ్డు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు గ్రామానికి రోడ్డు వేస్తానని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం 2కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 3కిలోమీటర్ల రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డును సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే సునీత పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో రోడ్డు సమస్య ఉందని సర్పంచ్ లక్ష్మీనారాయణ చాలాసార్లు చెప్పారన్నారు. అయితే ఆయన మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేసి గ్రామానికి వచ్చినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఉన్న గ్రామాల్లో కనీసం గుంతలు పడ్డ రోడ్లకు మట్టి కూడా వేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ రోడ్డు సమస్య ఉన్నా, తక్షణం నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. ఇప్పటికే 65 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు జరిగినట్టు చెప్పారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. మరోవైపు ఎన్నికలకు ముందే ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించేది లేదన్నారు. కచ్చితంగా హామీలు త్వరలోనే నెరవేరుస్తామని స్పష్టం చేశారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతులకు అందజేస్తామన్నారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి 15వేల రూపాయల ప్రకారం సాయం అందుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.





## శ్రీశైలంలో హోరెత్తిన తిరంగా యాత్ర

**పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి**

శ్రీశైలం, (చైతన్యరథం): పహల్గావ్ ఉగ్రదాడికి ప్రతిగా ముష్కర పాకిస్థాన్‌పై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా యుద్ధంలో పాల్గొన్న త్రివిధ దళాలకు కృతజ్ఞతాభినందనగా సోమవారం ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్ సెంటర్ వరకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. జాతీయ జెండా చేతపట్టి వేలాదిగా యాత్రలో పాల్గొన్నారు. మాజీ సైనికులు, అధికారులు, రైతులు, యువజనులు, కర్షక కార్మిక వర్గాలు, మహిళలు, ఎన్డీయే కూటమి నాయకులు, శ్రేణులు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్‌కు నివాళి అర్పించారు. భారత సైనికుల సేవలు, త్యాగాలను కొనియాడారు.

## టీడీపీ మహానాడు స్థల పరిశీలన

**పర్యటించిన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర బృందం**

కమలాపురం. (చైతన్యరథం): ఈనెల 27, 28వ తేదీలలో కడప జిల్లా కమలాపురం మండలం పబ్బాపురం గ్రామంలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికకు సోమవారం స్థల పరిశీలన చేశారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రయాదవ్, రామ్ గోపాల్ రెడ్డి లతో కలిసి జడ్పీ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్ స్థల పరిశీలన జరిపారు. శాసనమండలి సభ్యుల సలహాలు సూచనలు స్వీకరిస్తూ పార్టీ అధిష్టానానికి మహానాడు వేదిక నిర్వహించే స్థలానికి సంబంధించిన వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడు అంటే రాష్ట్ర ప్రజల పండుగని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వేలాదిగా తరలివచ్చి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## మినీ మహానాడుకు పోటెత్తిన తమ్ముళ్లు

**పాల్గొన్న ప్రజాప్రతినిధులు**

కావలి, (చైతన్యరథం): బలహీన వర్గాల అభివృద్ధి అజెండాతో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల కాలంలో మృతి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు, నాయకులతో కలిసి పలు తీర్మానలకు ఆమోదం తెలిపారు. కావలి నియోజకవర్గంలో దామవరం విమానాశ్రయం, రామాయపట్నం పోర్టు, బీపీసీయల్ కంపెనీను నిర్మిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ధన్యవాదములు తెలిపారు. అలాగే బిట్రగుంటలో వందే భారత్ సర్వీస్ సెంటర్, మల్టి మోడల్ లాజిస్టిక్ పార్క్, కేంద్రీయ విద్యాలయం కావాలని నాయకులు తీర్మానించారు. కావలి రూలర్ మండలానికి, అల్లూరుకు



సంబంధించి రాజుపాలెం నుంచి రామాయపట్నం పోర్టు వరకు అల్లూరు బైపాస్ తో జువ్వలదిన్నె ఫిషింగా హార్బర్ మీదగా జాతీయ రహదారి 4 లైన్లతో నిర్మాణానికి తీర్మానం చేశారు. కావలి పట్టణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఉదయగిరి రోడ్డు నుండి జాతీయ రహదారి వరకు పడమర వైపున బైపాస్ నిర్మాణానికి, కావలి పట్టణం తూర్పు, పడమరలను అనుసంధానం చేస్తూ రైల్వే అండర్ పాస్ లను నిర్మాణం చేయాలని, కావలి పట్టణంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు నిర్మాణం కోరుతూ, మినీ స్టేడియం ఏర్పాటు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానాలు చేశారు.

# ఓర్వలేక వైసీపీ నేతల తప్పుడు ఆరోపణలు, డబ్బా పత్రిక తప్పుడు రాతలు

## తప్పుడు కథనాల సాక్షికి బుద్ధి చెబుతాం


**టీడీపీ మహానాడులో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తదితరులు**

మడకశిం, (చైతన్యరథం): జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. వాటిని ఆధారంగా చేసుకుని వైసీపీ విషపుత్రిక సాక్షి తప్పుడు కథనాలను రాస్తోందని నిప్పులు చెరిగారు. వైసీపీ పాలకుల మాదిరి కక్కుర్తి పనులు చేయడం లేదు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తున్నామన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలం అని చెప్పుకుంటూనే పార్టీకి వెన్నుపోటు పొడిచిన దుర్మార్గులను ఏమాత్రం ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలను గౌరవించి, వాటికి కట్టుబడి పనిచేసేవారి కోసం వారికి ఏ సమస్య వచ్చినా వారికి అండగా నిలబడతానన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారధి గారు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిగారు, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి గారు, పార్టీ నాయకులు, నియోజకవర్గానికి చెందిన మండలాల కన్వీనర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కెఎస్ఎస్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, బూత్ ఇన్చార్జులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## త్వరలో రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ డబ్బులు

బద్వేల్, (చైతన్యరథం): టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులకు త్వరలో వారి ఖాతాల్లోకి కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో మేరకు అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం ఏడాదికి రూ20 వేలు మూడు దశల్లో వారి ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. బద్వేల్ మండలంలో జరిగిన పలు వివాహాలకు హాజరైన సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దర్శి టీడీపీ మహానాడు

**ఉద్వేగంగా మాట్లాడిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**




దర్శి, (చైతన్యరథం): పట్టణంలో సోమవారం సాయంత్రం మినీ మహానాడు సభకు హాజరైన ముఖ్య అతిధులు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మాట్లాడారు. ఈ సందర్బంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఉద్వేగభరితంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం లో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మారెళ్ల వెంకటేశ్వర్లు, మేడగం. వెంకటేశ్వర రెడ్డి కూరపాటి శ్రీను, పిడతల నేమిలయ్య, మోడీ. అంజనేయులు, సత్యనారాయణ,దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు, షేక్ తోహిద్ అంజూమ్, మేడం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరజవాన్ కుటుంబానికి ఐదు నెలల జీతం విరాళం

**తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వెల్లడి**

ఆళ్లగడ్డ, (చైతన్యరథం): అమరవీరుడు మురళి నాయక్ నివాళులర్పిస్తూ ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ నుండి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో జవాన్ మురళి నాయక్ మృతికి సంతాప సూచకంగా కొవ్వొత్తుల ప్రదర్శననిర్వహించారు. జాతీయ జెండాలతో జోహార్ మురళి నాయక్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ పాకిస్తాన్ లాంటి తీవ్రవాదులను మట్టు పెట్టడానికి ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కోసం ఆర్మీలో పోరాడి చనిపోయిన ప్రతి జవాన్‌కు నివాళు లర్పిస్తున్నామని అన్నారు. వీరజవాన్ కుటుంబానికి ఐదు నెలల జీతం విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు.



# ఉగ్రదాడికి ముందు పహల్గాంకు యూట్యూబర్ జ్యోతి

**- దర్యాప్తులో వెలుగులోకి విస్తుపోయే విషయాలు**



పాకిస్థాన్‌కు రహస్య సమాచారం చేరవేస్తూ అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతానికి వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇక, పాకిస్థాన్ ఐఎస్‌ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు తెలిసింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై భీకర ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు మూడు నెలల ముందు జ్యోతి పహల్గాం వెళ్లి అక్కడ వీడియోలు తీసినట్లు సమాచారం. ఆ సమాచారాన్ని పాక్ ఏజెంట్లకు చేరవేసి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

గూఢచర్యం ఆరోపణల కింద గత వారం జ్యోతిని హరియాణా పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఆమె గురించి అనేక విషయాలు బయటి కొచ్చాయి. పహల్గాం దాడికి ముందు ఆమె పలు మార్లు పాకిస్థాన్లో పర్యటిం చిందని, ఒకసారి చైనాకూ వెళ్లొచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె ఢిల్లీలోని పాక్‌రాయబార కార్యాలయం లోని అధికారి డానిష్‌తో కాంటాక్ట్‌లో ఉన్నట్లు నిర్ధారించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు గుర్తించారు. ట్రావెల్ బ్లాగర్, యూ ట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా ట్రావెల్ విత్ జో పేరుతో ఓయూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తోంది. 2023లో పాక్‌కు వెళ్లిన సమయంలో డానిష్ ఆమెకు పరిచయమయ్యాడు. జ్యోతిభారత్‌కు వచ్చిన తర్వాత కూడా అతడితో సంబంధాలు కొనసాగించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అతడిసూచన మేరకు.. అలీ అహ్సాన్ అనేవ్యక్తిని ఆమె కలిసింది. అతడు పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను జ్యోతికి పరిచయం చేసినట్లు సమాచారం. దేశ రక్షణకు చెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని ఆమె పాక్ వ్యక్తులకు చేరవేసినట్లు అధికారులు ఆరోపించారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను కూడా భారత్‌లో నిలిపివేశారు.

# చేసిందంతా చేసి మొసలి కన్నీళ్లా

**- మధ్యప్రదేశ్ మంత్రిపై సుప్రీంకోర్టు ఆగ్రహం**



న్యూఢిల్లీ: ఆర్మీ అధికారిణి కర్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్‌షాపై సుప్రీంకోర్టు తీవ్రఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ విషయంలో ఆయన క్షమాపణలను అంగీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం.. మంత్రి వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరపాలని ఆదేశించింది. అయితే, ప్రస్తుతానికి ఆయన అరెస్టుపై స్టే విధించింది. క్షమాపణలు ఎక్కడచెప్పారు? ఎలా చెప్పారు? క్షమాపణ చెబుతున్నప్పుడు అందులో కొంత నిజాయితీ ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు నటిస్తారు. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారు. ఇందులో మీ క్షమాపణ ఏ కోవలోకి వస్తుంది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మన స్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏమిటని అని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు.

"మీరో ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతీ పదాన్ని ఆచితూచి మాట్లాడాలి. మీ వీడియోను మేం చూశాం. చాలా అభ్యంతరకరంగా మాట్లాడారు. మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోందని మంత్రిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వ్యాఖ్యలపై విచారణ కోసం మంగళవారం ఉదయం 10 గంటల్లోపు సిట్‌ను ఏర్పాటు చేయాలని మధ్యప్రదేశ్ డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్రానికి చెందని ముగ్గురు ఐపీఎస్ అధికారులు అందులో ఉండాలని, వారిలో ఒకరు ఎస్పీ ర్యాంక్ కలిగిన మహిళా అధికారి ఉండాలని సూచించింది. అయితే, ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు.. విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది.

పాకిస్థాన్తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయన క్షమాపణలు చెప్పాలని గత విచారణలో న్యాయస్థానం ఆదేశించింది.

# భారత్ ధర్మసత్రం కాదు

**- సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

**- ఆశ్రయం కోసం శ్రీలంక జాతీయుడి పిటిషన్ కొట్టివేత**



న్యూఢిల్లీ: ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ధర్మ సత్రం కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మన దేశంలో ఆశ్రయం కోరుతూ శ్రీలంక జాతీయుడు వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం సోమవారం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ధర్మాసనం ప్రశ్నించింది.

నిషేధిత సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ)తో సంబంధాలున్నాయని ఆరోపణలతో 2015లో శ్రీలంకకు చెందిన ఓ వ్యక్తిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 2018లో అతడిని దోషిగా తేలుస్తూ 10 ఏళ్ల శిక్ష ఖరారు చేసింది. అనంతరం ఆ వ్యక్తి మద్రాసు హైకోర్టును ఆశ్రయించగా.. శిక్షను ఏడేళ్లకు తగ్గిస్తూ ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అయితే, శిక్ష పూర్తి కాగానే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. దీనిపై నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు.

దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటీషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది.

అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరపు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

## పాకిస్థాన్‌కు సమాచారం చేరవేత

# యూపీలో వ్యాపారి అరెస్ట్



లక్నో: పాకిస్థాన్‌కు సమాచారం చేరవేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇక వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం దాడి అనంతరం ఉగ్రవాదులను ఏరివేయడానికి భారత ప్రభుత్వం తీవ్రంగా గాలింపులు చేపడుతోంది. ఇందులో భాగంగా దేశంలో ఉంటూ ఉగ్రవాదులకు సహకరిస్తున్న దేశద్రోహులను గుర్తించడానికి నిఘా వర్గాలు చర్యలు తీసుకుంటున్నాయి. పాక్‌కు గూఢచర్యం చేస్తున్న పలువురిని ఇప్పటికే అధికారులు అదుపులోకి తీసుకోగా.. తాజాగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తను గూఢచర్యం ఆరోపణలతో ఆరెస్ట్ చేసినట్లు స్పెషల్ టాస్క్ ఫోర్స్ పేర్కొంది.

యూపీలోని రాంపూర్‌కు చెందిన వ్యాపారవేత్త షాజాద్.. పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) తరపున సరిహద్దుల్లో అక్రమ రవాణా, గూఢచర్యం చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. ఐఎస్ఐతో సంబంధాలు కొనసాగిస్తూ.. జాతీయ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు. గూఢచర్యం సమాచారాన్ని పంచుకునేందుకు అతడు పలుమార్లు పాక్ వెళ్లొచ్చాడని..పాక్‌కు సౌందర్య సాధనాలు, దుస్తులు, సుగంధ ద్రవ్యాలు ఇతర వస్తువులరవాణా ముసుగులో ఈ చర్యలకు పాల్పడేవాడని అన్నారు.

షాజాద్ భారత్‌లో పలు సిమ్ కార్డులను కొనుగోలుచేసి దేశంలోఉన్న ఐఎస్ఐ ఏజెంట్లకు అందించేవాడని.. ఉత్తరప్రదేశ్లో ఉన్న పలువురు యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహించి.. ఐఎస్ఐలో చేరడానికి పాక్ కు పంపించేవాడని అధికారులు తెలిపారు. అలా ఆ దేశానికి వెళ్లే వారికోసం ఉగ్రగవాదులు వారికి వీసాలు ఏర్పాటుచేసేవారని అన్నారు. ఇదే తరహాలో పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ చిక్కిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం జ్యోతి పోలీసుల కస్టడీలో ఉంది.

### జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల సహాయకుల అరెస్ట్..

ఉగ్రవాదుల కోసం జమ్మూకశ్మీర్ సహా పలు సరిహద్దు ప్రాంతాల్లో సైన్యం,పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే కొందరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకొని..పలు ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశారు. ఆదివారం రాత్రి షోపియాన్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్, ఇండియన్ ఆర్మీ బలగాలు చేపట్టిన సంయుక్త ఆపరేషన్లో ఇద్దరు ఉగ్రవాదుల సహాయకులను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. వారి నుంచి రెండు పిస్టళ్లు, నాలుగు గ్రనేడ్లు, 43 లైవ్ రౌండ్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు.

# హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్: సుప్రీం

న్యూఢిల్లీ: అదనపు న్యాయమూర్తులతో సహా హైకోర్టు న్యాయమూర్తులందరికీ పూర్తి స్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. పదవీ విరమణ చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షలు, న్యాయమూర్తులకు రూ.13.5 లక్షలు పెన్షన్ చెల్లించాలని, అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండటంపై ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

"ఒకే ర్యాంకు ఒకే పెన్షన్'ను వర్తింపజేయాలని స్పష్టం చేసింది. ఉద్యోగంలో చేరిన తేదీ, వారు అడిషనల్ జడ్జిలుగా రిటైర్ అయ్యారా, ఆ తర్వాత పర్మనెంట్ పోస్టులు ఇచ్చారా? అనే దానితో ప్రమేయం లేకుండా జడ్జిలందరికీ పూర్తి పెన్షన్ చెల్లించాలని జస్టిస్ అగస్టిన్ జార్జి అభిప్రాయపడ్డారు.

జడ్జీలు చేరిన సమయం, డిజిగ్నేషన్ ఆధారంగా వ్యత్యాసం చూపడం సమానత్వమనే ప్రాథమిక హక్కుకు విరుద్ధమని అన్నారు.

పదవీ విరమణ తర్వాత న్యాయమూర్తుల మధ్య ఎలాంటి వివక్ష చూపినా అది ఆర్టికల్ 14ను ఉల్లంఘించినట్టు అవుతుందని సీజేఐ పేర్కొన్నారు. అన్ని హైకోర్టుల న్యాయమూర్తులకు వారు ఎప్పుడు ప్రవేశించారనే దానితో సంబంధం లేకుండా పూర్తి పెన్షన్ పొందడానికి అర్హులని చెప్పారు. బార్ నుంచి ఎలివేట్ అయిన వారికి, జిల్లా జ్యుడిషియరీకి ప్రమోట్ అయిన వారికి మధ్య వ్యత్యాసం లేదని, న్యూ పెన్షన్ స్కీమ్ కింద ప్రయోజనాలన్నింటినీ జడ్జిలకు ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అడిషనల్ జడ్జీలుగా రిటైర్ అయిన హైకోర్టు జడ్జీలందరికీ పూర్తి పెన్షన్ ఇవ్వాలని పేర్కొంది.

# గాజా మొత్తం స్వాధీనం చేసుకుంటాం: నెతన్యాహు

గాజా ప్రాంతం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టంగా ప్రకటించారు. హమాస్‌తో పోరు నేపథ్యంలో గాజాలో మరోసారి దాడుల తీవ్రతను పెంచిన ఇజ్రాయెల్ ప్రధాని తాజాగా టెలిగ్రామ్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. దౌత్య కారణాలకు లోబడి గాజాలో క్షామాన్ని నివారించాల్సి అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. మా పోరాటం తీవ్రస్థాయిలో ఉంది. మేం పురోగతి సాధిస్తున్నాం. ఆ ప్రాంతం మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకుంటాం. ఇందులో వెనక్కి తగ్గేదేలేదు. విజయం సాదించాలంటే.. మనల్ని అడ్డుకోలేరనే విదంగా వ్యవవహరించాలని టెలిగ్రామ్ వేదికగా నెతన్యాహు ఒక వీడియోను పోస్టు చేశారు.

ఇటాఉంటే మరోసారి గాజాపై ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను పెంచింది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఖాన్ యూనిస్‌లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26 మంది.. మొత్తంగా 103 మంది మరణించారని స్థానిక ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులను తీవ్రం చేసినట్లు ఇటీవల నెతన్యాహు వెల్లడించిన సంగతి తెలిసిందే.

తాజాగా గాజాలోని రెండో అతి పెద్ద నగరమైన ఖాన్ యూనిస్, సమీప ప్రాంతాలను ఖాళీ చేయాలని స్థానిక ప్రజలకు ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. వాటిని ప్రమాదకరమైన పోరాట ప్రాంతాలుగా పరిగణిస్తునట్లు పేర్కొంది. మరోవైపు దోహాలో జరుగుతున్న చర్చల్లో హమాస్ బహిష్కరణ అంశాన్ని ఇజ్రాయెల్ తెరపైకి తీసుకొచ్చిందని



తెలుస్తోంది. యుద్ధం శాశ్వతంగా ఆగాలంటే గాజా పాలన నుంచి హమాస్ వైదొలగాలని, ఆయుధాలు అప్పగించాలని, ఆ సంస్థ ఉగ్రవాదులంతా ఇతర దేశాలకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేస్తోంది. అయితే గాజా నుంచి వెళ్లడానికి, ఆయుధాల అప్పగింతకు తాము సిద్ధంగా లేమని హమాస్ చెప్పినట్లు తెలుస్తోంది.

ఇటీవల పశ్చిమాసియా పర్యటనకు వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గాజా గురించి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. గాజాలోని పాలస్తీనియన్ను ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్.. దానిని అమెరికా నియంత్రణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉండన్నారు. గాజా ఫొటోలను చూశాను. అక్కడ ఒక్క భవనమూ లేదు. అన్నీ కుప్పకూలాయి. ఆ శిధిలాల కిందే ప్రజలు ఉంటున్నారు. ఇది అంగీకారయోగ్యం కాదు. గాజాను అమెరికా తీసుకోవాలని అనుకుంటున్నాను. స్వేచ్చా మండలంగా దాన్ని మలచాలి. గాజాకు సంబంధించి తనకు కొన్ని ఆలోచనలు ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు.



అమెరికా మాజీ అధ్యక్షుడు

## బైడెన్‌కు క్యాన్సర్

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు క్యాన్సర్ సోకినట్లు వెల్లడయింది. ఆయన ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు బైడెన్ కార్యాలయం తెలిపింది. ఇటీవల బైడెన్‌కు ఆ వ్యాధి సంబంధించిన లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఆయన ప్రోస్టేట్లో చిన్న కణతి ఏర్పడినట్లు గుర్తించారు. పరీక్షల్లో క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉందని అందులో వెల్లడించింది. దీనికి సంబంధించి చికిత్స అందించే అంశంపై బైడెన్ కుటుంబసభ్యులు వైద్యులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ కావడంపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా స్పందించారు. జో బైడెన్‌కు క్యాన్సర్ సోకిన విషయం తెలిసి నేను, నా భార్య మెలానియా చాలా బాధపడ్డాం. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ సైతం స్పందిస్తూ బైడెన్‌కు క్యాన్సర్ అనే విషయం తనను కలచి వేసిందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బైడెన్ కుటుంబానికి తాము అండగా ఉంటామని, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బైడెన్ పోరాట యోధుడని పేర్కొన్న ఆమె.. ఈ క్యాన్సర్‌ను ఆయన ధైర్యంగా ఎదుర్కొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, జో బైడెన్ ఆరోగ్యం గురించి భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

# భారత్ వ్యతిరేకులకు వైట్‌హౌస్ పెద్దపీట

భారత్ వ్యతిరేకులకు అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన అనుబంధ సంస్థ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ఇప్పటికే ప్రకటించింది. ఈ దాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అలాంటి సమయంలో అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థతో అనుబంధం కలిగిన ఇద్దరికి అమెరికా ప్రభుత్వ రిలీజియస్ లిబర్టీ కమిషన్‌లో చోటు కల్పిస్తూ వైట్ హౌస్ సలహా మండలి నిర్ణయం తీసుకుంది.

ఇస్మాయిల్ రోయర్, షేక్ హంజా యూసఫ్‌లకు అందులో చోటు కల్పిస్తూ.. వైట్ హౌస్ ఆదేశాలు జారీ చేసింది. వీరిలో ఇస్మాయిల్ రోయర్..



పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాలో శిక్షణ పొందాడు. ఇక మరొకరు షేక్ హంజా యూసఫ్.. ఉగ్రవాదులకు అనుకూలంగా మాట్లాడి.. పలువురిని తీవ్రంగా ప్రభావితం చేశాడనే అభియోగాలున్నాయి.

ఇస్మాయిల్ రోయర్ అసలు పేరు రాండల్ టోడ్ రోయర్. 1992లో అతడు ఇస్లాం మతాన్ని స్వీకరించాడు. అందులోనే అతడు తన కెరీర్‌ను మలుచుకున్నాడు. ఆ తర్వాత 20వ దశకం ప్రారంభంలో పాకిస్థాన్‌కు వెళ్లాడు. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాలో శిక్షణ పొందాడు.

ఇక షేక్ హంజా యూసుఫ్.. ఈయన పాశ్చాత్య ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన ఇస్లామిక పండితునిగా ఖ్యాతి పొందారు. అమెరికాలోని మొట్టమొదటి గుర్తింపు పొందిన ముస్లిం లిబరల్ ఆర్ట్స్ కళాశాల.. జైతునా కళాశాలకు సహా వ్యవస్థాపకుడిగా ఆయన కొనసాగుతున్నారు. అలాగే బర్కిలీలోని సెంటర్ ఫర్ ఇస్లామిక్ స్టడీస్‌కు సలహాదారుడిగా కూడా పని చేశారు. అదే విధంగా యూఎస్ దేశాధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తొలిసారి బాధ్యతలు చేపట్టిన సమయంలో విదేశాంగ శాఖలో షేక్ హంజా యూసుఫ్ కీలక పదవిని చేపట్టారు. నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి.. రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో హంజా యూసుఫ్ పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) 2016లో ఛార్జీ షీట్ నమోదు చేసింది. అయితే వీరి నియామకాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

బలూచిస్తాన్‌లో

## కారు బాంబు పేలుడు

### నలుగురు మృతి, 20 మందికి తీవ్రగాయాలు

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో పోలీసులు లక్ష్యంగా కారు బాంబు పేలిన సంఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా..మరో 20 మంది గాయపడ్డారు. 20 మందిలో 8మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఖిలా అబ్దుల్లానగరంలోని గులిస్తాన్ టౌన్‌లో 'పాకిస్తాన్ ఫ్రాంటైర్ కాప్స్' భవనం లక్ష్యంగా ఈ కారు బాంబు దాడి జరిగింది. భారీ స్థాయిలో బాంబు పేలుడు సంభవించటంతో ఫ్రాంటైర్ కాప్స్ భవనం దగ్గర ఉన్న చాలా షాపులు, వాహనాలు ధ్వంసం అయ్యాయి. పాకిస్తాన్ ప్రభుత్వంలో కీలక అధికారి ఫైజుల్లా ఘబిజాయ్‌ని కూడా లక్ష్యంగా చేసుకుని దాడి జరిగినట్లు సమాచారం. ఈ దాడిలో ఆయనకు ఏమీ కాలేదు. ఆయన భద్రతా సిబ్బంది ఒకరు చనిపోగా..మిగిలిన వారు బాంబు దాడిలో గాయపడ్డారు. ఇక, ఈ సంఘటనపై ఖిలా అబ్దుల్లా డిప్యూటీ కమిషనర్ మహ్మద్ రియాజ్ దావర్ మాట్లాడుతూ.. ' ఫ్రాంటైర్ కాప్స్ భవనాన్ని టార్గెట్ చేసి దుండగులు బాంబు దాడి చేశారు. బాంబు పేలుడు తర్వాత భద్రతా దళాలకు, దుండగులకు మధ్య కాల్పులు జరిగాయి. దుండగులు ఇంప్రువైజుడు ఎక్స్‌ప్లోజివ్ డివైజ్(ఎల్ఈడీ)ని కారులో బిగించి దాడి చేశారు. కారును రిమోట్ కంట్రోల్ ద్వారా ఆపరేట్ చేసినట్లుగా కనిపిస్తోందన్నారు. అన్నారు. ఈ దాడిపై తెహ్రీక్ ఈ తాలిబన్ పాకిస్తాన్ సభ్యులు స్పందించారు. పాకిస్తాన్ ఫ్రాంటైర్ కాప్స్ భవనం దగ్గర దాడికి పాల్పడింది తామేనని ప్రకటించారు. ఈ దాడిపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు చేపట్టారు. బాంబు దాడి నేపథ్యంలో ఖిలా అబ్దుల్లా.. చామన్ ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు.

ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం

## 6 కి.మీ ఎత్తుకు బూడిద

తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం సోమవారం బద్దలైంది. ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లెవొటోబి లకిలకిలో విస్ఫోటనాలు ఏర్పడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతం నుంచి దాదాపు 6 కి.మీ ఎత్తుకు మందపాటి బూడిద ఎగసిపడుతున్నట్లు తెలిపారు. సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని.. మాస్కులు ధరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. త్వరగా గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతంలో బూడిద ఇప్పటికీ ఎగసిపడుతోందని.. పెద్ద మొత్తంలో మరిన్ని విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఉందని ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ అధిపతి ముహమ్మద్ వాఫిద్ పేర్కొన్నారు. ఈ సమయంలో వర్షాలు పడితే అగ్నిపర్వతం చుట్టూ ఉన్న ప్రాంతాలకు సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అన్నారు.



# లక్నో ప్లే ఆఫ్ ఆశలు చిదిమేసిన ఎస్ఆర్‌హెచ్

- 205 పరుగుల భారీ స్కోరు చేసే ఒడిన పంత్ సేన
- 10 బంతులు ఉండగానే 6 వికెట్లతో గెలిచిన హైదరాబాద్


అభిషేక్ శర్మ 59(20) )


క్లాసెన్ 47(28)

ఐపీఎల్-2025లో లక్నో సూపర్ జెయింట్స్ ప్లే ఆఫ్ ఆశలు గల్లంతయ్యాయి. సోమవారం లక్నోలోని ఏక్‌నా స్టేడియం వేదికగా జరిగిన లీగ్ మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ 6 వికెట్లతో విజయం సాధించింది. దీంతో 12 మ్యాచ్‌ల్లో 10 పాయింట్లతో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి తప్పుకుంది. 12 మ్యాచ్‌ల్లో ఆ జట్టుకిది ఏడో ఓటమి. రేస్ నుంచి ఎలిమినేట్ అయిన ఐదో జట్టు లక్నో. ఇప్పటికే గుజరాత్, బెంగళూరు, పంజాబ్ జట్లు ప్లే ఆఫ్స్‌లో చోటు దక్కించుకోగా మిగిలిన నాలుగో బెర్త్ కోసం ముంబయి, ఢిల్లీ పోటీ పడుతున్నాయి.

తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 205 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు ఆ లక్ష్యాన్ని 18.2 ఓవర్లలోనే సునాయాసంగా ఛేదించారు. ఓపెనర్ అభిషేక్ శర్మ మరోసారి చెలరేగి 20 బంతుల్లోనే 6 సిక్సులు, 4 ఫోర్లతో 59 పరుగులు చేసి ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. హెన్రిచ్ క్లాసెన్ 47 (28 బంతులు: 1 సిక్స్, 4 ఫోర్లు), ఇషాన్ కిషన్ 35 (28 బంతులు: 2 సిక్స్‌లు, 3 ఫోర్లు), కమిందు మెండిస్ 32 (21 బంతులు: 3 ఫోర్లు) పరుగులు చేశారు.

లక్నో బౌలర్లతో దిగ్విజయ్ రాథీ 2, శార్దూల్ ఠాకూర్, విలియం రూర్కీ చెరో వికెట్ తీసుకున్నారు.

అంతకు ముందు లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్లు మార్‌క్రమ్, మిచెల్ మార్ష్ రాణించి అర్ధశతకాలు సాధించటంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. సన్‌రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న లక్నో ఓపెనర్లు మిచెల్ మార్ష్ (65), మార్‌క్రమ్ (61) బౌండరీల వర్షం కురిపించారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 115 పరుగులు జోడించారు. మార్ష్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆ తర్వాత వచ్చిన నికోలస్ పూరన్ (45) మరోసారి కీలక పరుగులు చేశాడు. దీంతో లఖ్‌నవూ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది.

ఈ మ్యాచ్‌లో తుది జట్టులో సన్‌రైజర్స్ స్వల్ప మార్పులు చేసింది యంగ్ లెఫ్టార్మ్ స్పిన్నర్ హర్ష్ దూబేకు తుదిజట్టులో చోటు కల్పించింది. వెటరన్ పేసర్ మహ్మద్ షమి స్థానంలో హర్ష్ దూబె జట్టులోకి వచ్చాడు. అటు రెగ్యులర్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ లేకపోవడంతో అభిషేక్ శర్మకు జతగా అథర్వ టైడే ఓపెనింగ్‌లో వచ్చాడు.

లక్నో సూపర్ జెయింట్స్ దాదాపుగా గత మ్యాచ్‌లో ఆడిన టీమ్‌నే కొనసాగించింది. అయితే స్పీడ్‌స్టర్ విల్ రూర్కీకి మాత్రం తుదిజట్టులో అవకాశం కల్పించింది. ఈ ఒక్క మార్పు తప్పితే ఇతర ఆటగాళ్ల విషయంలో కెప్టెన్ రిషబ్ పంత్ ఎలాంటి మార్పులు చేయలేదు.

## విరాట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి





టెస్ట్‌లకు రిటైర్‌మెంట్ ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని భారత జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వెంటనే వెనక్కి తీసుకోవాలని టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ విజ్ఞప్తి చేశాడు. కోహ్లి టెస్టులకు రిటైర్‌మెంట్ ప్రకటించడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒత్తిడి తగ్గింది కాబట్టి వన్డేల మీద అతడు ఫుల్ ఫోకస్ పెట్టొచ్చంటూ కొందరు సానుకూల వ్యాఖ్యలు చేస్తుంటే.. ఫామ్, ఫిట్‌నెస్‌తో పాటు అతడిలో ఎంతో క్రికెట్ మిగిలి ఉన్నా ఇలా అర్ధంతరంగా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకోవడం సరికాదని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ తరుణంలో ఒక కార్యక్రమంలో మనోజ్ తివారీ మాట్లాడుతూ ఎంతటి గొప్ప ఆటగాడికైనా ఒక దశలో మెదడు స్తబ్ధుగా మారిపోతుందని, అలాంటి సమయంలో పెద్దగా ఆలోచించకుండా హడావుడిగా నిర్ణయాలు తీసుకుంటారని అన్నాడు. కోహ్లీ విషయంలోనూ ఇలాగే జరిగి ఉండొచ్చన్నాడు. అతడిలో ఇంకా ఎంతో క్రికెట్ మిగిలి ఉందన్నాడు తివారీ. 10 వేల పరుగులకు చేరువలో విరాట్ ఉన్నాడని.. ఇలాంటి సమయంలో రిటైర్ అవ్వాలనుకోవడం సరికాదన్నాడు. 10 వేల పరుగుల మైలురాయి అనేది కోహ్లీకి పెద్ద విషయం కాకపోవచ్చని.. కానీ టెస్టులు ఆడాలని కలలుగనే క్రికెటర్లకు ఈ మైలురాయి చాలా పెద్దదని తెలిపాడు. దీన్ని అందుకునే అవకాశం కోహ్లీకి ఉందని, కానీ అతడు చేజేతులా వదులుకున్నాడని పేర్కొన్నాడు. రిటైర్‌మెంట్ విషయంలో కోహ్లీ తీసుకున్న నిర్ణయం సరికాదన్నాడు.ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటే అతడితో పాటు భారత క్రికెట్‌కూ ఎంతో మేలు చేకూరుతుందన్నాడు. ఎంత వీలైతే అంత త్వరగా అతడు కళ్లు మూసుకొని రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరాడు. విరాట్ గనుక తన నిర్ణయంపై వెనక్కి తగ్గితే అభిమానులకు అంతకుమించిన సంతోషం ఏదీ ఉండదని, ఫ్యాన్స్ ముఖాల్లో చిరునవ్వులు వీస్తాయని మనోజ్ తివారీ పేర్కొన్నాడు.

### శ్రేయస్ సారథ్యంలో..
## 11 ఏళ్ల తరువాల ప్లే ఆఫ్స్‌కు పంజాబ్



ఐపీఎల్‌లో ఎలాంటి అంచనాలు లేకుండా, నిలకడలేమికి మారు పేరుగా, ఎప్పుడూ పేలవ ప్రదర్శనతో కనీసం ప్లేఆఫ్స్ వరకు రాకుండానే వెనుదిరిగే పంజాబ్ కింగ్స్ జాతకాన్ని కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఒక్కసారిగా మార్చేశాడు. శ్రేయస్ నాయకత్వంలో పంజాబ్ జట్టు అద్భుత ప్రదర్శనతో 11 ఏళ్ల తర్వాత ప్లేఆఫ్స్ లోకి సగర్వంగా అడుగు పెట్టింది. తరచూ కెప్టెన్లు మారుతుండే జట్టు పంజాబ్. అలాంటి జట్టులోకి ఈ సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ వచ్చి, సారథ్య బాధ్యతలు చేపట్టి.. ఆ జట్టు రూపురేఖలనే మార్చివేశాడు. అటు బ్యాట్‌తో ఇటు కెప్టెన్సీతో ఆకట్టుకుంటూ.. తన జట్టును అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్లో 8 విజయాలను నమోదు చేసింది ఆ జట్టు. ఇక ఏ జట్టుకు సారథ్య బాధ్యతలు వహించినా.. తనదైన వ్యూహాలతో అద్భుతంగా ముందుకు నడిపిస్తాడు శ్రేయస్. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకూ మూడు వేర్వేరు జట్లకు సారథ్యం వహించి వాటిని ప్లేఆఫ్స్‌కు చేర్చిన ఏకైక కెప్టెన్ శ్రేయస్ అయ్యరే. గతంలో ఢిల్లీని కూడా తన సారథ్యంలోనే ప్లేఆఫ్సనకు చేర్చాడు. అతడి సత్తాను చెప్పేవి ఈ గణాంకాలే. గత సీజన్లో కోల్‌కతాకు సారథ్యం వహించి.. ఆ జట్టుకు టైటిల్ కూడా అందించాడు. అయినప్పటికీ ఆ జట్టు వదులుకోవడంతో.. మెగా వేలంలో పంజాబ్ రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. జట్టును అద్భుత రీతిలో నడిపిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. సారథి అంటే జట్టును నడిపించడమే కాదు.. జట్టు విజయాల్లో తనవంతు పాత్ర కూడా ఉండాలి. ఈ విజయ సూత్రాన్ని నిరూపిస్తూ ముందుకుసాగుతున్నాడు శ్రేయస్. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అయ్యర్.. ఇప్పటివరకూ 435 పరుగులు చేశాడు. అందులో ఒక ఇన్నింగ్స్‌లో శతకానికి (97, నాటౌట్) చేరువగా వచ్చాడు. ఆ మ్యాచ్‌లో సెంచరీ చేసే అవకామున్నా.. జట్టు కోసమే నిలబడ్డాడు.

గత సీజన్‌లో కోల్‌కతాను విజేతగా నిలబెట్టినా శ్రేయస్‌కు రావాల్సిన గుర్తింపు రాలేదనే విమర్శలూ ఉన్నాయి. ఎందుకంటే. ఆ జట్టు అతడిని ఆ తర్వాత వదిలేసుకుంది. కోల్‌కతా టైటిల్ విజయంలో అప్పటి మెంటార్ గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ క్రెడిట్ దక్కిందనే వాదనలూ ఉన్నాయి. ఈ అంశం పైనే తాజాగా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్పందించాడు.

గత సీజన్లో కోల్‌కతాను టైటిల్ విజేతగా నిలబెట్టినా.. శ్రేయస్‌కు తగిన గుర్తింపు లభించలేదు. ఆ ప్రశంసలు మరొకరికి దక్కాయి. జట్టు విజయాల్లో ప్రధాన పాత్ర పోషించేది కెప్టెనే. డగౌట్లో కూర్చున్న వ్యక్తి కాదు. ఈ ఏడాది చూడండి.. శ్రేయస్‌కు మంచి పేరు వస్తోంది. కోచ్ రికీ పాంటింగ్‌కు ఎవరూ క్రెడిట్ ఇవ్వడం లేదంటూ గవాస్కర్ పరోక్షంగా అప్పటి కోల్‌కతా మెంటార్ గౌతమ్ గంభీర్‌పై వ్యాఖ్యలు చేశాడు.

### ఛాంపియన్స్ ట్రోఫీలోనూ..

ఐపీఎల్లోనే కాదు.. గత చాంపియన్స్ ట్రోఫీలోనూ టీమిండియా తరపున అద్భుత ప్రదర్శన చేశాడు శ్రేయస్. టీమ్ ఇండియా టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. కాగా శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలో పంజాబ్ తొలిసారి టైటిల్ గెలవాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు.

## ఆ వార్తల్లో నిజం లేదు: బీసీసీఐ

ఇటీవల భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఏడాది జరగనున్న ఆసియా కప్ టోర్నీ నుంచి టీమిండియా వైదొలగాలని నిర్ణయించినట్లు వార్తలొచ్చాయి. అయితే, వీటిని బీసీసీఐ ఖండించింది. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ అయిన టీమ్ ఇండియా ఆడే అవకాశాలు లేవని ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. అంతేకాకుండా జూన్ నెలలో జరిగే మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలొచ్చాయి. ప్రస్తుతం ఆసియా క్రికెట్ మండలికి పాకిస్థాన్ మంత్రి, పీసీబీ చైర్మన్ మోసిన్ నఖ్వీ అధ్యక్షుడిగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తల్లో నిజం లేదని బీసీసీఐ తాజాగా స్పష్టం చేసింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఆసియా కప్, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ టోర్నీల్లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్లు జరుగుతున్న ప్రచారం మా దృష్టికి వచ్చింది. అటువంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఇప్పటి వరకు బీసీసీఐ ఏసీసీ ఈవెంట్ల గురించి చర్చించలేదు. ప్రస్తుతం మా దృష్టి అంతా ఐపీఎల్‌ను సజావుగా నిర్వహించడం, టీమ్ ఇండియా పురుషుల, మహిళల జట్ల ఇంగ్లాండ్ పర్యటనపైనే ఉంది. ఆసియా కప్ విషయం లేదా మరేదైనా ఏసీసీ ఈవెంట్ గురించి ఏ స్థాయిలోనూ చర్చ జరగలేదు. దీని గురించి ఏవైనా వార్తలు వస్తే అవన్నీ పూర్తిగా ఊహాజనితం. ఏసీసీ ఈవెంట్ గురించి ఏదైనా చర్చగాని, ముఖ్యమైన నిర్ణయంగాని తీసుకుంటే మీడియాకు వెల్లడిస్తామన్నారు.

# మరో స్టార్ వారసుడు

సూపర్ స్టార్ కృష్ణ వారసుడిగా ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో చిత్ర పరిశ్రమలోకి వస్తున్నారు. కృష్ణ పెద్ద కుమారుడు, మహేష్ బాబు సోదరుడు, నటుడు రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఎంట్రీకి రంగం సిద్ధమైనట్లు సమాచారం. త్వరలోనే అతడు హీరోగా కొత్త సినిమా పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఎక్స్ 100' ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారని టాక్. వైజయంతి మూవీస్, ఆనంద్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ నిర్మించే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ ప్రాజెక్టకు సంబంధించి జయకృష్ణ ఇప్పటికే ఫొటో షూట్లో పాల్గొన్నారట. యాక్టింగ్ సహా పలు అంశాలపై ఆయన శిక్షణ తీసుకున్నారని సమాచారం.

కృష్ణ పెద్ద కుమారుడు రమేష్ బాబు 1974లో బాలనటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. 'అల్లూరి సీతారామరాజు', 'మోసగాళ్లకు మోసగాడు', 'దేవుడు చేసిన మనుషులు' చిత్రాల్లో బాలనటుడిగా నటించి తండ్రి వారసత్వాన్ని చాటారు. 'నా ఇల్లే నా స్వర్గం', 'అన్నా చెల్లెలు', 'పచ్చతోరణం', 'ముగ్గురు కొడుకులు', 'సామ్రాట్, 'చిన్ని కృష్ణుడు', 'కృష్ణగారి అబ్బాయి', 'బజార్ రౌడీ', 'కలియుగ కర్ణుడు', 'బ్లాక్ టైగర్, 'కలియుగ అభిమన్యుడు' ఇలా మొత్తం 17 చిత్రాల్లో నటించారు. తన సోదరుడు మహేష్ బాబు నటించిన 'అతిథి', 'అర్జున్' చిత్రాలను నిర్మించారు. రమేష్ బాబు అనారోగ్యంతో 2022లో కన్నుమూశారు.



బ్లో అప్



# నాని సినిమాలో 'కిల్' విలన్




నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్. టైటిల్ టీజర్‌తోనే సినిమాపై అంచనాలను పెంచారు. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించి ఒక షెడ్యూల్ పూర్తయింది. ఈ నేపథ్యంలో ప్యారడైజ్లో నటించే ఇతర నటీనటుల ఎంపిక కొనసాగుతోంది. ఇందులో బలమైన ప్రతినాయకుడి పాత్రకు రాఘవ్ జుయెల్‌ను చిత్ర బృందం ఎంపిక చేసిందని సమాచారం.

బాలీవుడ్ యాక్షన్ మూవీ 'కిల్'లో తనదైన నటనతో మెప్పించాడు రాఘవ్. హావభావాలు, ఆహార్యంతోనే నటించి మెప్పించాడు. శ్రీకాంత్ ఓదెలకు అతడి టైమింగ్ నచ్చడంతో ఇప్పుడు ప్యారడైజ్ కోసం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో నానికి దీటుగా నటించే నటుడు దొరికాడంటూ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హై ఎనర్జీ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో పాత్రల నేపథ్యం బలంగా ఉంటుందని టీమ్ చెబుతోంది. దీంతో దర్శకుడు శ్రీకాంత్ అందుకు తగిన నటీనటులను ఎంపిక చేసే పనిలో ఉన్నారు. రాఘవ్ లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే తెలిసే అవకాశం ఉంది.

మరోవైపు ఇందులో కథానాయికగా ఇప్పటికే కీర్తి సురేష్‌ను చిత్ర బృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో కీలకమైన నాని తల్లి పాత్ర కోసం కూడా అన్వేషణ జరుగుతోంది. ఇప్పటికే పలువురు సీనియర్ నటీమణులను సంప్రదించినట్లు సమాచారం. త్వరలోనే ఈ పాత్రకు సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరాఠీ నటి సోనాలి కులకర్ణిని దాదాపు ఖాయం చేసినట్లు సమాచారం. దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న సినిమా కావడంతో అందుకు తగినట్లే చిత్ర బృందం కూడా నటీనటులను ఎంపిక చేస్తోంది.

# అతడికి జీవితాంతం రుణపడి ఉంటా

మనకంటూ ఒక స్థాయి వచ్చాక ఎవరైనా సాయం చేస్తారని, మనమెవరో తెలియనప్పుడు సాయం చేసినవారిని మాత్రం జీవితాంతం మర్చిపోలేమంటున్నాడు విలక్షణ నటుడు విజయ్ సేతుపతి. తన నటనతో అన్ని భాషల్లోనూ అభిమానులను సొంతం చేసుకున్నారు హీరో విజయ్ సేతుపతి. ప్రస్తుతం 'ఏస్' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని కెరీర్ తొలి నాళ్లను గుర్తుచేసుకున్నారు. దర్శకుడు ఆర్ముగ కుమార్‌కు జీవితమంతా రుణపడి ఉంటానన్నారు. తాను నటుడిగా కెరీర్ ప్రారంభించడానికి ఆయనే కారణమన్నారు. అర్ముగ కుమార్ వల్లే తనకు '96' సినిమాలో అవకాశం వచ్చిందన్నారు. మొదటిసారి అవకాశం కోసం వెతుకుతున్నప్పుడు 'వర్ణం' అనే సినిమాకు ఆడిషను వెళ్లాను. అక్కడికి వెళ్లాక సన్నివేశం చెప్పి డైలాగులు కూడా నన్నే రాసుకొని నటించమని ఆడిగారు. నేను డైలాగులు కూడా రాయగలనని అప్పుడే తెలుసుకున్నాను. ఆర్ముగ కుమార్ ఆ టీముకు నా పేరు సిఫార్స్ చేశారు. అలా ఆ సినిమాలో అవకాశం వచ్చింది. అలాగే కల్ట్ క్లాసిక్ మూవీ '96'లో నేను నటించడానికి కూడా ఆయనే కారణం. 'దయచేసి ఒక సారి ఈ సినిమాకు విజయ్ సేతుపతి ఆడిషన్ తీసుకోండి. పాత్రకు సరిపోడు అనుకుంటే తిరస్కరించండి'అని అర్ముగ కుమార్ '96'టీముకు చెప్పాడు. మనకు ఒక స్థాయి వచ్చాక ఎవరైనా మనకు సాయం చేస్తారు. కానీ, మనం ఎవరో తెలియనప్పుడు కూడా సాయం చేయడం గొప్ప విషయం. ఆ సాయం చిమ్మ చీకటిలో నిండిన ఇంటిలో దీపం వెలిగించడం లాంటింది. ఆరోజు నా జీవితంలో ఆ దీపాన్ని వెలిగించిన వ్యక్తి ఆర్ముగకుమార్. అతడికి రుణపడి ఉంటాను" అని విజయ్ సేతుపతి చెప్పారు.

ప్రస్తుతం విజయ్ సేతుపతి, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ కామెడీ ఫిల్మ్ 'ఏస్' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆర్ముగ కుమార్ దర్శకుడు. తమిళంతో పాటు, తెలుగులోనూ మే 23న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పట్టాలెక్కిన సూర్య కొత్త సినిమా



వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న తమిళ హీరో సూర్య కొత్త సినిమా మొదలయింది. ప్రస్తుతం 'రెట్రో'విజయాన్ని ఎంజాయ్ చేస్తోన్న సూర్య కొత్త చిత్రాన్ని పట్టాలెక్కించారు. 'లక్కీ భాస్కర్'తో విజయాన్ని అందుకున్న వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఆయన సినిమా చేయనున్నారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్లో సోమ వారం వేడుకగా జరిగింది. ఇందులో సూర్య, వెంకీ అట్లూరి, ఇతర చిత్రబృందం పాల్గొన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. మమితా బైజు కథానాయిక. జీవీ ప్రకాష్ ఈచిత్రానికి స్వరాలు అందించనున్నారు. సార్, లక్కీ భాస్కర్ తర్వాత వెంకీ అట్లూరి చిత్రానికి వర్క్ చేయడంపై జీవీ ప్రకాశ్ స్పందించారు. 'హ్యాట్రిక్' కోసం వర్క్ చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. సూర్య 46వ చిత్రంగా ఇది సిద్ధం కానుంది.

# సాయి ధన్సికతో విశాల్ పెళ్లి?

హీరోయిన్ సాయి ధన్సికతో నటుడు విశాల్‌పెళ్లి జరగనుందనేవార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే ప్రేమలో ఉన్న వీరిద్దరూ త్వరలో వివాహ బంధంతో ఒక్కటి కానున్నారని టాక్. తాను త్వరలోనే పెళ్లిచేసుకుంటానని నటుడు విశాల్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన వివాహం గురించి పలు వార్తలు తాజాగా తెరపైకి వచ్చాయి. హీరోయిన్ సాయి ధన్సికతో ఆయన ఏడడుగులు వేయనున్నారంటూ ప్రచారం జోరందుకుంది. ఇప్పటికే వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని, వీరి ప్రేమకు పెద్దలు అంగీకారం తెలిపారని త్వరలోనే పెళ్లి కూడా జరగనుందని పలు తమిళ, ఆంగ్ల పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ వార్తలను ఉద్దేశించి విశాల్ లేదా సాయి ధన్సిక మాత్రం స్పందించలేదు. విశాల్ పెళ్లి గురించి ఇలాంటి వార్తలు రావడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ ఆయన వివాహంపై ఎన్నో వార్తలు వచ్చాయి. వరలక్ష్మి, అభినయ వంటి పలువురు హీరోయిన్ల పేర్లు కూడా వార్తల్లో నిలిచినప్పటికీ చివరికి అవన్నీ ప్రచారస్థాయిలోనే ఆగిపోయాయి. 'నడిగర్ సంఘం' బిల్డింగ్ నిర్మాణం పూర్తైన వెంటనే తాను పెళ్లి చేసుకుంటానని గతంలో విశాల్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఆ బిల్డింగ్ నిర్మాణం పూర్తైంది. ఈ విషయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. పెళ్లి గురించి మాట్లాడారు. త్వరలోనే పెళ్లి చేసుకుంటా. నా జీవిత భాగస్వామిని కనుగొన్నాను. ఇప్పటికే పెళ్లి గురించి మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఇది తప్పకుండా ప్రేమ వివాహమే. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తా.. అని తెలిపారు. విశాల్‌కు గతంలో అనీషా అనే నటితో నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల వీరి నిశ్చితార్థం రద్దైంది. తమిళనాడుకు చెందిన సాయి ధన్సిక పలు తమిళ చిత్రాల్లో నటించారు. తెలుగులో తెరకెక్కిన 'షికారు', 'అంతిమ తీర్పు', 'దక్షిణ' వంటి చిత్రాల్లో హీరోయిన్‌గా సందడి చేశారు.

